# కర్నూలు | నంద్యాల వార్త

7 ఫిబ్రవరి , 2025 శుక్రవారం పేజీలు 4


## పాఠశాలలు బలోపేతానికి ప్రతిపాదనలు : జిల్లా కలెక్టర్





**కర్నూలు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :**
పాఠశాలలు బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలు ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. గురువారం పాఠశాలల బలోపేతం రీస్ట్రక్చరింగ్ అంశం పై కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, కర్నూలు నియోజకవర్గ స్పెషల్ అధికారులతో, డిప్యూటీ విద్యాశాఖాధికారులతో, మండల విద్యాశాఖాధికారులతో కలెక్టర్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మండల విద్యా శాఖాధికారులతో మాట్లాడుతూ విద్యా శాఖ రూపొందించిన గైడెన్స్ ప్రకారం పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలను రూపొందించాలని సూచించారు..ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, కర్నూలు నియోజకవర్గాలకు సంబంధించిన క్లస్టర్ల వారీగా పాఠశాలలు, విద్యార్థుల వివరాలను మండల విద్యా శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు.. సమావేశంలో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డిఈఓ శామ్యూల్ పాల్, డిఆర్డిఎ పిడి నాగశివలీల, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు సమన్యాయం

**: బలహీనవర్గాల అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం.. ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**చిప్పగిరి, జనవరి,06, ప్రభాతవార్త:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. గురువారం చిప్పగిరిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ని తాలూకా సోషల్ మీడియా అధ్యక్షులు గా నను మోనేష్ ను నియామించినందుకు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షికి, యువనేత బుసినేచంద్రశేఖర్కి మరియు బుసినే శ్రీరాములు కృతజ్ఞతలు తెలిపి సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో బడుగు బలహీన వర్గాలతో పాటు మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేశాడని కొనియాడారు. కష్టపడే వారికి పార్టీలో మంచి స్థానం ఉంటుందని గుర్తు చేశారు. తాను సామాన్య కార్యకర్తలని అలాంటి నన్ను ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే చేసిన బాధ్యత జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. దీంతో ఆయన రుణపడి ఉంటానని అలాగే ఆలూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు యస్ కె గిరి, మండల కన్వీనర్ సఫి ఉల్లా,తాలూకా విద్యార్థి విభాగం అధ్యక్షులు రాజు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు శేషప్ప, దర్గప్ప,శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ రాధకృష్ణ, వైస్సార్సీపీ యువ నాయకులు శంబులింగ, హనుమంతు, హరీష్, ఈశ్వర్, మేఘనత్, ఈరన్న,నవీన్, శ్రీను, రమేష్, వీరభద్రప్ప, సాయి తదితరులు పాల్గొన్నారు.



# మొద్దు నిద్రలో..మున్సిపాలిటీ..!

- రోడ్లు, డ్రైనేజీలు లేకున్నా పర్మిషన్లు ఇస్తాం..
- మీ ఇష్టం వచ్చినట్టు అపార్ట్మెంట్లు కట్టుకోండి
- మురికి నీరు రోడ్ల మీదికి వదలండి..



**రోజు రోజుకు నంద్యాల మున్సిపాలిటీ ప్రతిష్ట మసకబారుతుందా.. నంద్యాల ఎమ్మెల్యే, మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగా శరవేగంగా రోడ్లకు, కాలువలకు భూమి పూజ చేస్తూ పలు పనులు ప్రారంభించడం జరిగిందని పట్టణ ప్రజలకు తెలిసిందే.. ఎప్పుడో శాంక్షన్ అయినా కాలువలు, రోడ్లకు టెండర్లు పిలిచి, అగ్రిమెంట్లు పూర్తయినా పనులు ప్రారంభం కానీ వైనం..**

**నంద్యాల, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త ప్రతినిధి:**
నంద్యాల పట్టణంలోని ఒక కాలనీ అపార్ట్మెంట్లలోని మురికి నీరు రోడ్ల మీదికి వదలడంతో పట్టణంలోని మిగతా కాలనీలు ప్రజలు కూడా మా ఇళ్లలోని మురికి నీరు కూడా రోడ్ల మీదికి వదులుతాం అంటున్న వైనం.. బొమ్మల సత్రం దగ్గర ఉన్న బిషప్ బంగ్లా ఎదురుగా ఉన్న విజయనగర్ కాలనీ మరియు పక్కనున్న పెద్ద, పెద్ద అపార్ట్మెంట లలోని మురికి నీరు రోడ్ల మీదికి ఏదేచ్ఛగా వదులుతున్న వైనం. ఒక అపార్ట్మెంట్లోని మురికి నీరు రోడ్ల మీదికి ఏరులై పారుతున్న పట్టించుకోని వైనం. రాత్రి, పగలు తేడా లేకుండా మురికినీరు రోడ్ల మీదికి వదిలి వాహనదారులకు, పాదాచారులకు తీవ్ర ఆటగంగా మారిన వైనం. మున్సిపాలిటీ వారే ప్రోత్సహించే విధంగా ఉండడంతో ఏమీ చేయని నిస్సహాయ స్థితిలో ఉన్న కాలనీవాసులు. ఏరులై పారుతున్న మురికి నీరుని చూసి కూడా మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ అటు, ఇటు తిరుగుతున్న హెచ్చరించని వైనం. గత కొన్ని సంవత్సరంల నుంచి కాలువ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న బొమ్మల సత్రంలోని విజయనగర్ కాలనీ వాసులు. విజయనగర్ కాలనీకి కాలువలు శాంక్షన్ అయ్యి, అగ్రిమెంట్ పూర్తయినా పనులు ప్రారంభం కానీ వైనం. ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు వేస్తూ కూడా కనీసం మౌలిక వసతులైన డ్రైనేజీ కల్పించకపోవడంపై స్థానికుల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తం అవుతున్నట్టు తెలుస్తోంది. కాలువ పనులు త్వరగా ప్రారంభించక పోతే కాలనీవాసు లందరూ కలిపి ఇంటి పన్ను, కులాయి పన్ను రసీదులు తీసుకుని కోర్టు ద్వారా మున్సిపల్ కమిషనర్ కి నోటీసులు పంపించడానికి సిద్ధంగా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. అదే జరిగితే నంద్యాల పట్టణంలో మొట్ట మొదటిసారిగా మున్సిపల్ కమిషనర్ కి నోటీసులు ఇచ్చిన కాలనీగా గుర్తింపు పడిపోతున్నట్టు తెలుస్తోంది. మౌలిక వసతులైన డ్రైనేజీలు లేకుండా పెద్దపెద్ద అపార్ట్మెంట్లు కట్టుకున్న వారిది తప్పు. కాలువలు, రోడ్లు లేవని తెలిసి కూడా పర్మిషన్లు ఇస్తున్న మున్సిపాలిటీది తప్పు. ప్రజల దగ్గర నుంచి పన్నులు తీసుకున్న ప్పుడు, ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మున్సిపాలిటీ దేనని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇన్ని రోజులు సహనంతో ఎదురుచూసిన విజయనగర్ కాలనీవాసులు తొందరగా కాలువలు వేయకపోతే చట్టపరమైన చర్యలకు దిగబోతున్నట్టు తెలుస్తోంది.

## గోనెగండ్ల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- ప్రజలతో మాట్లాడి గ్రామ సమస్యను తెలుసుకున్న ఎస్పీ**

**గోనెగండ్ల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన గోనెగండ్లలోని పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు.మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి,అందులో ఎన్ని సమస్యాత్మక గ్రామాలు ఎన్ని మండలంలో లా అండ్ అర్డర్ అందుపులో ఉందా అని సీఐ గంగాధర్ ను అడిగితెలుసుకున్నారు.మండలంలోని ఎన్ని గ్రామాలలో పోలీస్ పీకెట్ ఉందని అడిగారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన మండల ప్రజలతో ఆయన మాట్లాడారు.ఇక్కడ ఎ పంటలు అధికంగా సాగు చేస్తారు.గ్రామాలలో పరిస్థితి ఏమిటని అడిగారు.గాజులదిన్నె ప్రాజెక్టు,ఎల్లెల్సీ ఉంది కావున ఇక్కడ సాగు నీటినికి ఎలాంటి ఇబ్బంది లేదని ప్రజలు తెలిపారు.







### ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్‌పై...

# బెడిసికొట్టిన.. అవిశ్వాస కుట్ర..!?

- : 12మంది వైసిపి కౌన్సిలర్ల ఆశలపై నీలు చల్లిన మాజీ ప్రజాప్రతినిధి
- : అనుకున్నది ఒకటి అయింది మరొకటి
- : వైసిపి మున్సిపల్ కౌన్సిలర్ల రాజకీయం నిరాశకు గురి
- : నైతిక విలువలు లేని రాజకీయాలతోనే వెన్నుపోటు రాజకీయాలు
- : త్వరలోనే మాజీ ముఖ్యమంత్రిని కలిసేందుకు సిద్ధం..?

**ఆత్మకూరు, ఫిబ్రవరి06, ప్రభాతవార్త:**
శ్రీశైలం నియోజకవర్గంలో వైసిపి పార్టీలో నాలుగు వర్గాల మధ్య జరిగిన కౌన్సిలర్ల ఆవిశ్వాస రాజకీయ కుట్రపై బెడిసి కొట్టిందని చెప్పవచ్చు 12మంది కౌన్సిలర్ల ఆశాలపై నీళ్ల చల్లిన మాజీ ప్రజాప్రతినిది అని చెప్పవచ్చు. గత నాలుగు రోజుల నుంచి ఆత్మకూరు పట్టణంలోని మున్సిపాలిటిలో కౌన్సిలరుల మధ్య జరుగుతున్న వర్గ విబేదాలతో మున్సిపల్ చైర్మన్ పీఠం దించే పని కట్టుకున్న నలుగురు కౌన్సిరులకు సరైన గుణపాఠం జరిగిందని చెప్పవచ్చు. అనుకున్నది ఒకటి జరిగింది మరోకటని చెప్పవచ్చు. గత రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలోని హైద్రబాద్ మహనగరంలో మాజీ ప్రజాప్రతినిధితో చర్చలు కొనసాగించేందుకు వార్డు కౌన్సిలర్లు ఏకంగా 12మంది పనికట్టుకొని ఇక్కడి నుంచి బయలు దేరి వెళ్లారు. అయితే 24వార్డులలో ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే కౌన్సిలర్లు ప్రజా సమస్యలను పక్కన పెట్టి కేవలం చైర్మన్ పీఠంపైనే దృష్టి సారించడం మొదలు పెట్టారు. అయితే పార్టీ అదిష్టానం ఆదేశాలతోనే ఆవిశ్వాస తిర్మాణం పెట్టాలని చెప్పడంతో కొందరు కౌన్సిలరులకు ఏమిచేయాలనో దిక్కుతోచలేక పోయింది. వైసిపి కౌన్సిలర్లు 19మంది వైఎస్సార్ కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నారు. ఇటివలే జరిగిన రాజకీయ పరిణామాల నేపధ్యంలో అధికార పార్టీలోకి నలుగురు కౌన్సిలరులు వెళ్లిపోయారు. ముగ్గురు కౌన్సిలర్లు చైర్మన్ పదవిపై కన్నెయడంతో ఎవరి బలం ఎంతో నిరూపించుకోవాలని మాజీ ప్రజాప్రతినిధికి బలవంతంగా తీసుకెళ్లిన్నట్లు అసలు విషయం బయట పడింది. దీంతో మరోసారి ఆత్మకూరు మున్సిపాలిటిలో నాకు వెన్నుపోటు రాజకీయాలు జరుగుతాయా అని గమనించిన ఆ ప్రజాప్రతినిది ఆవిశ్వాస కుట్రను బెడిసికొట్టే విదంగా కౌన్సిరులకు నచ్చజెప్పి పంపించిన విషయం ఆత్మకూరు పురపాలకలో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి.





**మచ్చలేని మున్సిపల్ చైర్మన్‌పై రాజకీయ ఆశాలు అని నిరాశాలే..**
మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నాలుగేళ్ల పూర్తి కావస్తున్నప్పటికి ఏనాడు చేయని అభివృద్దిని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా చేసి చూపించారు. ఈమెకు తోడుగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్ సహకారంతో పట్టణంలో సీసీరోడ్లు, డ్రైనేజి, జగనన్నకాలనీల అభివృద్ధి, పట్టణ సుందరీకరణ భాగంగా డిజిటల్ విద్యుత్ దీపాలు, సెల్ఫిస్పాట్, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమణల తొలగింపు, ఇటివలే జరిగిన ఆత్మకూరు ఇస్తేమాకు వసతుల కల్పన..


• వివరాలు 2లో


# హెల్మెట్‌తో.. ప్రాణ రక్షణ..!

**: హెల్మెట్ ధరించడం పై అవగాహన ర్యాలీ**
**: జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్.. రంజిత్ బాషా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





**కర్నూలు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**
ద్విచక్ర వాహన ద్వారా దారులు హెల్మెట్ వాడటంతో ప్రమాదాల నుండి ప్రధాన రక్షణ కలుగుతుందని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు 2025 లో భాగంగా గురువారం హెల్మెట్ ధరించడం పై జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. హెల్మెట్ పై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హెల్మెట్ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. హెల్మెట్ ధరించి అవగాహన బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమై కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్,కలెక్టరేట్ మీదుగా సి. క్యాంపు సెంటర్ వరకు కొనసాగింది. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా మాట్లా డుతూ.... జాతీయ రహదారి భద్రత వారోత్స వాలలో భాగంగా రోడ్డు భద్రత పై ప్రజలలో అవగా హన కల్పించేందుకే ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నామన్నారు. ప్రతి పౌరుడు తన భద్రతకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల న్నారు. క్షేమంగా వెళుతున్నా అవతలి వ్యక్తులు ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి బైక్ లు నడిపి ఇతరులను రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్నారన్నారు. ఈ ప్రమాదాలలో హెల్మెట్ ధరించకపోవడం వలనే తలకు ఎక్కువగా గాయా లు అయి రోడ్డు ప్రమాదా లలో చనిపో తున్నారన్నారు. అంద రూ ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు.

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ.. జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ భాధ్యతగా హెల్మెట్ ధరించాల న్నారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనల్ శాంతకుమారి, సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఆర్డీఓ సందీప్ కుమార్, అడిషనల్ కమాండెంట్ నాగేంద్రరావు, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ , డిఎస్పీలు, సిఐలు , ఆర్ ఐలు, ఆర్ టి ఓ అధికారులు ఎస్సైలు, ఆర్ ఎస్సై లు, ట్రాఫిక్ పోలీసులు, సివిల్ , ఎఆర్ , ఎపిఎస్పీ సిబ్బంది, ఆయా షోరూం ల సిబ్బంది, డ్రైవింగ్ స్కూళ్ళ వారు సుమారు 700 మంది హెల్మెట్ ర్యాలీ పాల్గొన్నారు.

# మత్స్యకార్మికుల అభివృద్ధికి కృషి-ఎమ్మెల్యే బీవీ




**గోనెగండ్ల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**
గాజులదిన్నె ప్రాజెక్టులో ఉన్న మత్స్యకార్మిక సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం గాజులదిన్నె ప్రాజెక్టు నందు మత్స్యకారులు సంఘం ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు మత్స్యశాఖ డీడీ శ్యామల,జీడీపీ డీఈ విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ మత్స్య కార్మికులు ఉమ్మడి మత్స్య సంపదను మరింత పెంచాలన్నారు.ప్రభుత్వ అందించే సబ్సీడీ రుణాలను సద్వినియో చేసుకోవాలని కోరారు.ఇక్కడ ప్రాజెక్టులో పెంచే చేపలను ఇతర ప్రాంతాలకు అమ్మకాలు హోల్ సేల్‌గా అమ్మకాలు జరపడం వల్ల కష్ట పడిన మత్స్యకార్మికుల కు సరైన ధర లభించకపోవ చ్చును కావున ఇక్కడే ఫిషరిష్‌రిటైల్ షేల్ బిజినెష్ హబ్ ఏర్పాటు చేస్తే కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.మత్స్యకార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు గాను తన వంతు సహకారాం ఎల్లప్పుడు అందిస్తామని ఆయన అన్నారు.జిల్లా మత్స్యకార శాఖ డీడీ శ్యామల మాట్లాడుతూ మినిరిటైల్ అవుట్‌లేట్ పథకం కింద ఎస్సీ,ఎస్టీ మహిళలకు 60శాతం సబ్సీడీతో రూ.1.75 లక్షలు రుణాలు అందజేస్తుందని త్రీ విలన్ స్కూటీ కం ఐస్‌బాక్స్ ద్వార పబ్లాక్‌లో ఫిషరీస్ వ్యాపారం చేసుకునేందుకు ఉపయోగం పడుతుందన్నారు. అలాగే ఫోర్ వీలర్ వెహికల్ ఫిష్ రెస్టారెంట్ ఏర్పాటుకు గాను ప్రభుత్వం 40 శాతం సబ్సీడీతో రూ.20లక్షలు రుణం అందజేస్తుం దని తెలిపారు.తక్కువ నీటిలో చేపలు పెంచుకొని బిజినెస్ చేసుకునేందుకు గాను ప్రభుత్వం బయోఫోక్ ద్వార యూనిట్‌కు 40 శాతం సబ్సీడీతో రూ.14లక్షలు రుణం ఇస్తుందన్నారు.అలాగే మత్స్యకారులు బోట్లు వలలు కొనుకునేందుకు గాను ప్రభుత్వం రూ.30వేలు అందజేస్తుందని ఇప్పటి వరకు గాజులదిన్నె ప్రాజెక్టు మత్స్యకారులకు 10 మందికి వచ్చాయనా న్నారు.ఏపి పథకం కింద రాయలసీమ జిల్లాలో మూడు రిజర్వాయం లను ప్రభుత్వం ఎంపిక చేయగా అందులో గాజులదిన్నె ప్రాజెక్టు ఉన్నదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి,ఎంపీడీవో మణిమంజరి, మత్స్యకార సంఘం గౌరవ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ హనుమంతు,మత్స్యకార సంఘం అధ్యక్షుడు రంగస్వామినాయుడు,స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# దొంగ అరెస్ట్..

**– సొమ్ము రికవరీ**

**బనగానపల్లె, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలో గత సంవత్సరం నవంబర్ 14వ తేది కొండపేటకు చెందిన గొంగళి కుమారి ఇంటిలో పట్టపగలు జరిగిన చోరీ సంఘటనలో మూడు తులాల బంగారం, 15తులాల వెండి దొంగలించారని నమోదు చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి సొమ్మును రికవరీ చేయడం జరిగిందని బనగానపల్లె అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి స్థానిక ఎస్ఐ దుగ్గిరెడ్డి, క్రైమ్ టీమ్ అనుమానితులను విచారించి కర్నూలు, నంద్యాల, బనగానపల్లె తదితర ప్రాంతాల్లో విచారణ జరిపి అన్వేషించి మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన మనోహర్‌ను ముద్దాయిగా గుర్తించి విచారించగా దొంగతానికి పాల్పడ్డారని సదరు వ్యక్తి ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో మంచి ప్రగతి సాధించి కేసును చేధించి సొమ్మును రికవరీ చేసి ముద్దాయిని అరెస్ట్ చేసినందుకు ఎస్ఐ దుగ్గిరెడ్డి, క్రైమ్ టీమ్‌కు పోలీస్ ఉన్నతాధికారులకు అభినందనలు తెలిపినట్లు అలాగే రివార్డు కూడా అందజేయనున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వేడి వల్ల ప్రజలు చాలా మంది మెడల మీద పడుకోవడం జరుగుతుందని ఈ సందర్భంలో కింద ఉన్న ఇంటిలో దొంగతనాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. బయటకు వెళ్లేటప్పుడు ఇంటిలో ఉన్న బంగారం, డబ్బు బ్యాంకుల్లో, లాకర్లు పెట్టుకోవాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దుగ్గిరెడ్డి, పోలీస్ సిబ్బంద తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి ఏర్పాట్లల్లో లోపం ఉండరాదు :ఈఓ శ్రీనివాసరావు



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి06,ప్రభాతవార్త :**
శ్రీశైలక్షేత్రంలో పిబ్రవరి 19 నుండి మార్చి01వ వరకు జరుగునున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండకూడదని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు.గురువారంనాడు ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ రక్షిత మంచినీటిసరఫరా పట్ల ప్రత్యేక శ్రద్ద కనబరచాలన్నారు.భక్తుల రద్దీకి అనుగుణంగా మంచినీటి సరఫరా చేయాలని సూచించారు.అదే విధంగా వివిధ ప్రాంతాలలో గల మంచీనీటి ట్యాంకుల నిర్వహణా పట్ల కూడా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల వద్ద మంచీనీటి సరఫరా ఉండలన్నారు. ఈక్రమంలోనే తగినంత మేరకు లైటింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు.భక్తుల సౌకర్యార్థం ఈ పార్కింగ్‌లో లడ్డూప్రసాదాల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు.పలు చోట్ల ప్రసాదాల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం వలన భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.ఈ పరిశీలనలో ఈఈలు నరసింహరెడ్డి,మురళీకృష్ణ,ఇంచార్జ్ డిఈఈ చంద్రశేఖర్‌రెడ్డి,ఏఈ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**నందికొట్కూరు టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**
ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును సమగ్ర అధ్యయనం చేసేందుకు నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య గురువారం వినతిపత్రం అందజేశారు. అందరికి సమాన న్యాయం కోసం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఏపీలో కూడా అమలు కోరుతూ ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, దస్తగిరిలతో కలిసి గిత్తా జయసూర్య అమరావతిలో రంగనాథ్ మిశ్రాకు వినతిపత్రం అందజేశారు.



# మహిమా నిత్యుడు.. శ్రీ సిద్దేశ్వరుడుకొండ..!



**హోలగుంద పిబ్రవరి06,ప్రభాతవార్త :** గుహల్లో స్వయంభూగా వెలిసిన మహిమాన్వితుడు శ్రీ సిద్దేశ్వర స్వామి మహారథోత్సవ కార్యక్రమం హోళగుంద నందు నేడు ఆంగరంగ వైభవంగా జరగనుంది. వారం రోజుల పాటు జరిగే రథోత్సవం ఉత్సవాలలో ఇప్పటికే నంది ఉత్సవము, గణోత్సవము వైభవంగా జరిగాయి. నేడు మహా రథోత్సవ కార్యక్రమం వేలాదిమంది భక్తుల నడుమ వైభవంగా సాగనుంది. రథోత్సవ ఉత్సవాలలో ప్రత్యేకమైన లంకాదహన కార్యక్రమము సిద్ధేశ్వరస్వామి ఆలయం పరిసర ప్రాంతాలలో ఘనంగా జరగబోతుంది రథోత్సవ ఉత్సవాలకు సంబంధించి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. శ్రీ సిద్దేశ్వర స్వామి సన్నిధానం ఎంతో మహి మాన్వితంగా వాసికెక్కింది. జిల్లాలోనే మారుమూల మండలం హోల గుంద కర్ణాటక సరిహద్దు ప్రాంతం. మండల కేంద్రం హోళగుంద నందు వెలిసిన శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయానికి 366 సంవత్సరాల క్రితం కొండ గుహలో స్వయంభువుగా వెలిసి భక్తుల కోరికలు, కష్టాలు తీరుస్తూ ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల భక్తుల నుండి ప్రతినిత్యం పూజలు అందుకుంటున్నాడు. గత 58 సంవత్సరాల క్రితం ఆర్కియాలజీ విభాగం వారు గ్రంథస్తం చేసిన ఆలయ చరిత్ర వివరాలు ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం ధర్వాడ యూనివర్సిటీలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం మాఘమాసం శుద్ధదశమి రోహిణి నక్షత్రం నాడు జరిగే రణోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివస్తారు. రణోత్సవ ఉత్సవాలలో ప్రత్యేకమైన లంకాదహన కార్యక్రమానికి సుమారు 5 లక్షల రూపాయలు వెచ్చించి రకరకాల, రంగురంగుల బాణాసంచా కాలుస్తూ ప్రేక్షకులను అలరించడం అనవాయితీ. శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలలో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా సాంస్క ృతిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో అధికంగా కర్ణాటక ప్రాంత వాసులు రథోత్సవ కార్యక్రమానికి పాల్గొంటార న్నారు ఆలయ చరిత్ర: స్వయంభువుగా వెలసి మండల కేంద్రంలో కొలువై. విశేష పూజలు అందుకుంటున్న సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవం వెనుక 365 సంవత్సరాల చరిత్ర కనిపిస్తుంది. రథోత్సవ నిర్వహణను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన గౌడ కుటుంబ సభ్యులు గత కొన్ని వందలాది సంవత్సరాలుగా తమ సొంత ఖర్చులతో ఉత్సవాలను జరుపుతారు. ఆలయ ధర్మకర్త వంశీకులు అయినా కొట్టేగౌడకు కలలో కనిపించిన సిద్ధేశ్వరుడు తాను కొండ గుహలలో స్వయంభువుగా వెలిసి ఉన్నానని, తనకు ఆలయం నిర్మించి పూజలు జరపాలని సిద్ధేశ్వరుడు కోరారు. మరుసటి రోజు ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశానికి వెళ్లి వెతకగా అక్కడి గుహ ప్రాంతాలలో స్వయంభువుగా వెలసిన ఈశ్వరలింగం కనిపించడంతో ఆనందాశ్చర్యాలతో పరవశించి పూజలు జరిపించారు. అనంతరం కుటుంబ సభ్యుల సహకారంతో ఆలయాన్ని నిర్మించి పూజలు జరిపిస్తూ వచ్చారు. నాటి నుండి నేటి వరకు గ్రామ పెద్దలుగా మంచి కీర్తి సాధించారని చెప్పుకోవచ్చు. కొౖబేగౌడ ఆలయాన్ని నిర్మించగా ఆయన కుమారుడు అమర గౌడ ఆలయ ప్రతిష్టను ఇనుమడింపచేస్తు, ఆలయ గోపురాన్ని 165 సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టి మహారథన్ని తయారుచేయించి రోహిణి నక్షత్రం. మాఘ శుద్ధ దశమి నాడు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడంఆలయ ధర్మకర్త రాజా సంపన్న గౌడ్అనవాయితీ. గతంలో హోళగుంద, హాలహర్వి మండలాల్లో వేలాది ఎకరాల భూములతో 50 గ్రామాలను పాలించారు. వీరి పరిపాలన మెచ్చిన అప్పటి బ్రిటీష్ మహారాణి 1840 సంవత్సర కాలంలో వీరికి రాజా బిరుదును ప్రధానం చేయడంతోపాటు కానుకగా బంగారు ఖడ్గాన్ని బహూకరించారు. చేతి కర్రపై సంపూర్ణ రామాయణం ఇతిహాసాన్ని బొమ్మలరూపంలో చెక్కించి, చిన్న పెట్టెలో పట్టుచీరను బ్రిటిష్ రాణికి కానుకగా వీరి కుటుంబ సభ్యులు కానుకగా ఇచ్చినట్లు చరిత్ర చెబుతుంది. ప్రస్తుత ఆలయ



ధర్మకర్త మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ తండ్రి సిద్ధ మల్లన్న గౌడ హోళగుంద అభివృద్ధికి బాటలు వేశారు. అలాగే హోళగుంద నందు ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడానికి స్థలాలను విరాళంగా అందించారు. తహసిల్దార్, మండల అభివృద్ధి, మండల విద్యా వనరుల కేంద్రం, వెలుగు, విద్యుత్ కార్యాలయం, వైద్య కేంద్రం తదితర ప్రభుత్వ కార్యాలయాలు వీరు విరాళంగా అందించిన స్థలంలోనే నిర్మితమయ్యాయి. నేడు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ, భారత్ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శివ శంకర్ గౌడ్, అమర గౌడ కుటుంబ సభ్యులు రేవన సిద్దన గౌడ, మల్లికార్జున గౌడ, బసవరాజ గౌడ, వారి తనయులు సిద్దార్థగౌడ హరీష్ గౌడ, మహేష గౌడ, వారి అడుగుజాడల్లో నడుస్తూ నేడు వారం రోజుల పాటు జరిగే రథోత్సవ ఉత్సవాలను నేడు అంగరంగ వైభవంగా శ్రీ సిద్దేశ్వర మహారథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది

## ప్రమాదవశాత్తు ఆరు గడ్డివాములు దగ్ధం..

: మంటల్లో కాలి బూడిదైన గడ్డివాములు..



**హోళగుంద, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** హోళగుంద మండల కేంద్రంలోని స్థానిక 4వ వార్డు దిడ్డి కాలనీ వద్ద రైతులు కుద్లుర్ రజాక్, ముల్లా అబ్దుల్లా లకు చెందిన మూడు గడ్డివాములు మంటల్లో దగ్ధమయ్యాయి. అలాగే ముద్దట్టమాగి గ్రామంలో మూడు గడ్డివాముల దగ్ధమై దాదాపుగా ఒక లక్ష 80 వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు కురువ ఈరన్న తెలిపారు ఒక్కసారిగా ఎగిసిన మంటల్లో గడ్డివాములు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. గమనించిన స్థానికులు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి నీళ్ల ట్యాంకులతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వచ్చేపాటికి గడ్డివాములో పూర్తిగా దగ్ధమయ్యాయని బాధితులు వాపోయారు స్థానికులు మంటలను ఆర్పడానికి ఎంత ప్రయత్నం చేసినా మంటలు అదుపు కాకపోవడంతో రైతు అబ్దుల్ రజాక్ చెందిన రూ. 80000 విలువ గల రెండు గడ్డివాములు, ముల్లా అబ్దుల్లా కు చెందిన 40000 విలువ గల ఒక గడ్డివామి మంటల్లో కాలి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఎంతో కష్టపడి మూగజీవాల కోసం ఏర్పాటు చేసుకున్న గడ్డివాములు దగ్ధమవడంతో రైతులు బోరున విలపించారు. మంటల్లో గడ్డి వాములు కాలి పోవడంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. తాసిల్దార్ నిజాముద్దీన్ మార్లమడికి సర్పంచ్ తనయుడు రమేష్ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ విఆర్ఓ ప్రహ్లాద్ పాల్గొన్నారు.

## బాలల సత్వర చికిత్స కేంద్రాన్ని సందర్శించిన జడ్జి

– బాలలకు అందుతున్న సేవలపై ఆరా



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి06, ప్రభాతవార్త;** ఆదోని మండల బాలల సత్వర చికిత్స కేంద్రాన్ని గురువారం ఆదోని మండల న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్, జడ్జి పి.జె.సుధ, అడిషనల్ డీఎంఅండ్హెచ్ఓ సత్యవతి సందర్శించారు. అక్కడ ఉన్న వైద్యులు నవీన్, పీడియాట్రిషన్, వైద్యులతో మాట్లాడారు. పిల్లలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. 0-18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అందించే వైద్య సుదపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో పుట్టుకతో లోపం గల చిన్నారులకు చెవి, కంటి, విటమిన్, మానసిక లోపం గల పిల్లలకు శిక్షణ పొందిన వైద్యులచే ఉచిత వైద్యం అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. నేటి బాలలే రేపటి పైరులని, బాలల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జడ్జి పిలుపునిచ్చారు.

## వికసిత్ భారత్ కేంద్ర బడ్జెట్ పై హార్షం

**ఆస్పరి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** వికసిత భారత్ కేంద్ర బడ్జెట్పై బిజెపి మండల అధ్యక్షుడు అర్పణ నరసప్ప హర్షం వ్యక్తం చేశారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వికసిత భారత్ బడ్జెట్ సామాన్య ప్రజలకు మద్య తరగతి, ఉద్యోగస్తులకు మరియు రైతులకు, మహిళలకు చిన్న చిన్న తరహా వ్యాపారులు పరిశ్రమలు పెట్టుకున్న వారందరికి బడ్జెట్ ప్రవేశపెట్టారు. ముఖ్యంగా మద్య తరగతి కుటుంబ ప్రజలకు చదువుకున్న నిరుద్యోగులకు ఇది గొప్ప వరమని ఆయన తెలిపారు. ఎందుకనగా 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను రద్దు చేసిన మోడీ సర్కార్ కేంద్ర ఆర్థిక మమంత్రి నిర్మలాసీతరామన్ ప్రవేశపెట్టిన 2025-26 సంవత్సరం బడ్జెట్లో దాదాపు 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మద్య తరగతి కుటుంబ ప్రజలకు ఉద్యోగులకు పన్ను రద్దు చేస్తున్నట్లు వారు ప్రకటించారన్నారు, దీనిపై దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

## అమ్మవార్లను దర్శించుకున్న శ్రీనివాస్రెడ్డి

**మంత్రాలయం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఉన్న మారెమ్మ, దేవమ్మ అమ్మవార్లను టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్రెడ్డి గురువారం దర్శించుకున్నారు. గ్రామ దేవర ఉత ్సవాల్లో భాగంగా అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ ్మవార్లర్లకు తమ మొక్కులను తీర్చుకున్నారు. సూగూరు గ్రామాన్ని అన్ని విధాలుగా క్షేమంగా కాపాడాలని అమ్మవార్లను వేడుకున్నారు. ఆలయ అర్చకులుతీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అంతకుముందు శ్రీనివాస్రెడ్డికి ఆలయ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు ఎల్లారెడ్డి, బిసిసెల్ అధ్యక్షులు అమర్నాథ్రెడ్డి, విజయరామిరెడ్డి, తిక్కస్వామిగౌడ్, నరా ్సరెడ్డి, నారాయణ, నాగరాజు, హనుమంతు, ఈరన్న, భాస్కర్రెడ్డి, సుజ్ఞానం, దుబ్బన్న పాల్గొన్నారు.

## 10వ తరగతి హాస్టల్ విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణి

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూపాడుబంగ్లా మండలంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ 32 మంది విద్యార్థులకు మరియు గురుకులం పాఠశాల హాస్టల్లో 72 మంది విద్యార్థులకు పరీక్ష కిట్లు ఇందులో పరీక్ష పాడ్, పెన్, పెన్సిళ్ళు, కంపాస్ స్కేల్లను జిల్లా మరియు మండల స్థాయి అధికారులు కాంట్రిబ్యూషన్తో గురువారం మండల ప్రత్యేక అధికారి నాగరాజరావు, అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్ శాఖ వారి ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.చంద్రశేఖర్ నాయక్, యం.పి.డి.ఓ.గోపికృష్ణ. డిప్యూటి తహసిల్దార్ నాగన్న, హాస్టల్ వర్డెన్ ఉమాదేవి, గురుకులం ఇన్చార్జ్ ప్రినిప్సపల్ ఫిలమోన్ప్రసన్నకుమార్, పి.డి.విజయకుమార్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల మృతికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**చాగలమర్రి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**



మండలం లో పలువురు వైసీపీ నేతలు మరణించడంతో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గురువారం వారి కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని బ్రహ్మణపల్లె గ్రామానికి చెందిన గొల్ల పెద్ద నాగన్న, శెట్టివీడు గ్రామానికి చెందిన ఓబులేసు, చాగలమర్రి పట్టణానికి చెందిన బడిగింజల పద్మ, వైసీపీ నాయకుడు జీతేంద్ర భార్య మరణించారు. వారి కుటుంబాలను కలిసి పరామర్శించి వారి కుటుంబాల అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో మండల కన్వీనర్ కుమార్రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి, ఎంపిటిసి సత్యనారాయణ, చక్రంబీడి అధినేత రియల్ ఏస్టేట్ వ్యాపారి ముల్లా షబ్బీర్ అహమ్మద్, మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, లైలా, షబ్బీర్, బురానుద్దీన్, సుబ్రమణ్యం, పెద్ద దస్తగిరి, లక్ష్మీరెడ్డి, బడిగింజల దామోదర్, బి రఘురాం తదితరులున్నారు.

## జగన్ ఆహంకారం వదిలి ప్రజలో తిరగండి

**ఆత్మకూరు, ఫిబ్రవరి06, ప్రభాతవార్త:** మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అహంకారం వదిలి ప్రజలో తిరగండి కనీసం సానుబూతి అయిన వస్తుందని జనసేనా నాయకులు అరుణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ 2.0గా వస్తున్నారు అంటూన్నారు 1.0లో ఉన్నప్పుడు ప్రజలు నరకం చూశారన్నారు. దళితుల మీద బడుగు బలహీన వర్గాల మీద మీ హయంలో చుక్కలు చూశారని, లిక్కర్ స్కాం చేశారన్నారు. మహిళలు అని చూడకుండా మీ కార్యకర్తలతో పచ్చి బూతులు తిటించారు ఇవ్వని గమనించి ప్రజలు మిమల్ని ఓడించారన్నారు. ఇప్పటికైన ఆహం వీడి ప్రజలో తిరుగుతే కనీసం సానుబూతి అయిన వస్తుందన్నారు.

## పంచాయతీ నుండి ఎలాంటి ధృవీకరణ పత్రాలు ఇవ్వం

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** ఆలూరు మండలంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలో ఇళ్ల స్థలాలకు సంబంధించి ఎలాంటి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇవ్వమని ఆలూరు మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు తేల్చి చెప్పారు. ఈ మేరకు గురువారం ఆలూరు ఇన్చార్ జ సబ్ రిజి స్ట్రార్ వేణుగోపాల్ను కలిసి జిల్లా పంచాయతీ అధికారి జారీ చేసిన ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ఇళ్ల స్థలాలకు సంబంధించి ఎలాంటి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వలేమని ఆయన సబ్ రిజిస్ట్రార్కు తెలిపారు. ఇలాంటి ధృవీకరణ పత్రాలు ఇవ్వడం వల్ల కోర్టులో సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రమేష్, ఉల్చాప్ప, నిఖిల్మోడీ, గర్జప్ప, ఉసేనప్ప, రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్పై... బెడిసికొట్టిన.. అవిశ్వాస కుట్ర..!?

(మొదటి పేజీ తరువాయి ) :

ఆత్మకూరు మున్సిపల్ శాశ్విత భవనానికి శ్రీకారం ఇలా చెబుకుంటూ పోతే అనేక దీర్ఘకాలిక సమస్యలకు వీరి కాలంలోనే పరిష్కారం లబించింది. వీటిన్నంటిని జీర్ణుంచుకోలేని రాజకీయ స్వార్ధపరులు తోటి కౌన్సిలరులే కొందరు మున్సిపల్ పీఠం నుంచి గద్దెదింపేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగించారు. వీరికి అండగా ఆ పార్టీ నాయకులే కుట్రలు చేయడం వెన్నుపోటు రాజకీయాలు చేయడం విశ్లేషకులుగా అంతుపట్టడం లేని తీరుగా మారింది.

**త్వరలోనే మాజీ ముఖ్యమంత్రిని కలిసేందుకు సిద్దమైన మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీదు..**

వైసిపి పార్టీలో నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటిలో సార్వత్రిక ఎన్నికల సమయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చెప్పిన ఒకమాట కోసం పార్టీ కోసం నిరంతరం పనిచేశారు. మున్సిపల్ చైర్మన్కు అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో ముందుకు వెళ్తూన్న నేపథ్యంలో పార్టీ ఆదిష్టానం పెద్దలతో అన్ని విభాగాలలో సరిసరా సంబందాలు ఉన్న విషయం అందరికి తెలసిందే. త్వరలోనే మాజీ ముఖ్యమ ంత్రిని కలిసేందుకు సిద్దమైన మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ ఉన్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. మున్సిపాలిటిలో ఎలాంటి అవిశ్వాస తిర్మాణానికి తావులేకుండా మరో ఐదు సంవత్సరాల పాటు డాక్టర్ మారుఫ్ ఆసియానే చైర్మన్గా కొనసాగడం జరుగుతుంది.

## అక్రమ తవ్వకాల్లో తీసిన రాతిదూలాలను సీజ్ చేసిన మైనింగ్ అధికారులు



**వెల్దుర్తి, ఫిబ్రవరి6, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలోని నర్సాపురం గ్రామ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో ఇటీవల కొందరు అనుమతులు లేకుండా అక్రమంగా త్రవ్వకాలు జరిపి రాతిదూలాలను బయటకు తీసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై మైనింగ్ ఆర్ఐ సాంబశివారెడ్డి, టిఏ బాలనాయక్, నర్సాపురం విఆర్వో మౌలాలితో కలిసి గురువారం ఆ ప్రదేశానికి వెళ్లి త్రవ్వకాల్లో బయటకు తీసిన 111 రాతిదూలాలను సీజ్ చేసి పంచనామా నిర్వహించారు. సీజ్ చేసిన రాతిదూలలకు నెంబర్లు వేసి విఆర్వోకు స్వాధీనం చేశారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

– విద్యార్థులు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి06, ప్రభాతవార్త;** ఆదోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరేకల్ ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం ఉచిత కన్ను, చెవి, ముక్కు, గొంతు, జనరల్ వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు 300 మంది విద్యార్థినీలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందించినట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడంఎట్ డాక్టర్ కృష్ణమూర్తి, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పనులు చేసేందుకు డాక్టర్లు ఎప్పుడూ ముందుంటారన్నారు. ఉచిత వైద్యశిబిరాలను విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మానవసేవే మాధవసేవ అని విశ్వసించే ఇండియన్ అసోసియేషన్ ఇటువంటి ఉచిత పరీక్షా శిబిరాలను చాలా నిర్వహిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ హరీష్, కోశాధికారి డాక్టర్ ఆదిత్య, కార్యదర్శి డాక్టర్ మధుసూదన్, డాక్టర్ మనీషా తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుపై డిఎల్పిఓ విచారణ



**వెల్దుర్తి, ఫిబ్రవరి6, ప్రభాతవార్త :** వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీకి సంబంధించిన ధృవీకరణపత్రం జారీపై ఒకరు ఫిర్యాదు మేరకు గురువారం డిఎల్పిఓ లక్ష్మీ విచారణ చేపట్టారు. ఆమె వెల్దుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకొని ఇఓఆర్డీ రవికిశోర్, ఇఓ లక్ష్మీనాథ్లతో వివరాలను తెలుసుకు న్నారు. ధృవీకరణ జారీ సమయంలో ఇక్కడ విధుల్లో ఉన్న అధికారులను సైతం పిలిపించి ఆమె విచారణ చేశారు. ఈ విచారణపై నివేదికను డిపిఓకు అందజేస్తామన్నారు. ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.

## నిన్న కొడుకు.. ఈరోజు తండ్రి మృతి

–వక్రీకరించిన విధిరాత – తీవ్ర విషాదంలో ఆ కుటుంబం



**చాగలమర్రి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** స్థానిక చాగలమర్రి పట్టణంలోని ముల్లా వీధికి చెందిన ముల్లా జహింగీర్, రబ్బానిలు తండ్రి కొడుకులు నిన్న కొడుకు, ఈరోజు తండ్రి మరణించారు. దీంతో ఆ కుంటుంబంలో తీవ్ర విషాదాలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు వివరాల మేరకు జహింగీర్ కొడుకు రబ్బాని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో విధులు నిర్వహిస్తుండేవాడు బుధవారం గుండెపోటుతో మరణించారు. కొడుకు మరణం జీర్ణించుకోలేని తండ్రి గురువారం మరణించాడు. జహింగీర్ గ్రామపంచాయితీ గేట్లను వసూలు చేస్తు జీవనం సాగించేవాడు. కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తు తండ్రి కొడుకులు మరణించడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ముల్లా రబ్బానికి 4 సంవత ్సరాల క్రితం వివాహం అవ్వగా ఒక కుతూరు ఉంది. వీరి మరణం పట్టణంలో సంచలనంగా ఒకరోజు కొడుకు మరసటిరోజు త ండ్రి మరణించడంతో ఆ కుటంబానికి ఇదిశాపంగా మారిందని పలువురు కన్నీటీపర్వతం అయ్యారు.

## భారీగా కర్ణాటక మద్యం పట్టివేత

– స్వాధీనం చేసుకున్న ఆలూరు ఎక్సైజ్ సీఐ లలిత దేవి



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** ఆలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆస్పరి, దేవనకొండ వెళ్లే రహదారిలో గల ముత్తుకూరు బంగారమ్మ ఆర్చీ వద్ద భారీగా కర్ణాటక మద్యాని ్న స్వాధీనం చేసుకున్నట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆలూరు ఎక్సైజ్ సీఐ లలిత దేవి గురువారం తెలిపారు. ఎక్సైజ్ సీఐ తెలిపిన వివరాల మేరకు ఆలూరులోని ఆస్పరి-దేవనకొండకు వెళ్లే రహదారిలో ముత్తుకూరు బంగారమ్మ ఆర్చీ వద్ద కరా ్ణటక మద్యం తరలిస్తున్నారన్నర సమాచారంతో సిబ్బందితో కలిసి దాడిచేసి కారులో తరలిస్తున్న పది బాక్స్ల కర్ణాటక మదా ్యన్ని స్వాధీనం చేసుకుని కారును సీజ్చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేసినట్లు సీఐ తెలిపారు. కర్ణాటక మదా ్యన్ని స్వాధీనం చేసుకోవడంతో కర్నూలు జిల్లా అబ్కారీ మరియు ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు సీఐ లలితదేవి, ఎస్ఐ నవీణ్బాబు, సిబ్బందిని అభినందించారు. ఇందులో భాగంగా గీత ఉపకులాలకు సంబంధించిన మద్యం దుకాణాలను దరఖాస్తు చేసుకోవడం పై గీత ఉపకులాల్లో గల లైసెన్ ్స కలిగిన వారితో సమావేశం నిర్వహించి మద్యం ఎమ్మార్పీ ధరల పై మార్జిన్ 14శాతానికి పెంచుతూ రా ష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అయితే గీత ఉపకులాలకు ప్రభుత్వం కేటాయించిన మద్యం షాప్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని సుధీర్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐతోపాటు ఎస్ఐ నవీణ్ బాబు, హెడ్కానిస్టేబుల్ నాలయ్య, విజయ్ కుమార్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి వేడుకలు విజయవంతం చేయండి

**కొత్తపల్లె, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మండలంలోని కొలనుభారతి క్షేత్రంలో జరిగే భీష్మ ఏకాదశి వేడుకలు విజయవంతం చేయాలని కాకనూరు శారదాపీఠం పిఠాధిపతి శివయోగేంద్ర సరస్వతీ ఆలయ సిబ్బందికి సూచించారు. ఈనెల 9, 10న జరిగే వేడుకల ఏర్పాట్లపై పలు సూచనలు ఇచ్చారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని సూచించారు.

## మానసిక లోపం గల పిల్లలకు శిక్షణ పొందిన వైద్యులచే ఉచిత వైద్యం



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** పుట్టుకతో లోపం గల చిన్నారులకు చెవి, కంటి, మిటమిన్, మానసిక లోపం గల పిల్లలకు శిక్షణ పొందిన వైద్యులచే ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఏపీ రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ అమరావతి వారి అదేశాల మేరకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రంను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి, డిఎంహెచ్వో శాంతికళ సందరి ్శంచారు. అక్కడున్న డాక్టర్లు శైలేష్కుమార్, మేనేజర్ షేక్ ఇర్ఫాన్లు జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రంలో 0 నుంచి 18 సంవత ్సరాల పిల్లలకు గల అందించే వైద్యసదుపాయల గురించి వివరించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ అమరావతి అదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ వారు ఇంటింటి సర్వే నిర్వహించడానికి న్యాయవాదులు, పారా లీగల్ ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, కమ్యూనిటి హెల్త్ అఫీసర్లచే టీమ్లను ఏర్పాటు చేసి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లో ఫిబ్రవరి 10 నుంచి 24 వరకు విభిన్న సామర్థ్యం గల పిల్లలను గుర్తించి వారికి బాలల సత్వర చికిత్స కేంద్రం ద్వారా చికిత్స చేయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాది కరుణాజ్యోతి, వాలంటీర్లు రాయపాటి శ్రీనివాసులు, సుధ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## నీరు వృథా కాకుండా వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్ నిర్మాణాలు చేపట్టాలి

– ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు



**సిబెళగల్, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** సిబెళగల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న నీటి కుళాయిల నుంచి వృథాగా పోయే నీటిని వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్ నిర్మాణాలు చేపట్టి వాటిల్లోకి మళ్లించాలని మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆర్డబ్ల్యూఎస్ డీఈ జి.శ్రీనివాసులు సూచించారు. గురువారం ఎంపిడివో కార్యాలయంలో డీఈ శ్రీనివాసులు అధ్యక్షతన మండల పరిధిలోని ఆయా సచివాలయాల ఇంజనీరింగ్ అసిసెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు వద్ద ఉన్న కుళాయిల ద్వారా వాడుకున్న, వృథా పోయే నీటిని రీఛార్జ్ స్ట్రక్చర్ నిర్మాణాల్లోకి మళ్లించాలనా ్నరు. ఈ వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 25వేలు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ నిర్మాణాలను సర్పంచ్ల ద్వారాగాని లేదా గుత్తేదారుల ద్వారా గాని త్వరితగతిన నిర్మించాలని ఆయయన సూచించారు. అదే విధంగా రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని మండల పరిధిలోని గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర ్యలు చేపట్టి ప్రజలకు తాగునీటిని అందించే విధంగా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ గోనె నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ విదానంలో పంటలు పండించాలి

**ఆత్మకూరు, ఫిబ్రవరి06, ప్రభాతవార్త:**



రైతులు ప్రకృతి వ్యవసాయ విదానంలో పంటలు పండించాలని కొట్టాలచెరువు సర్పంచ్ నాగలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ ఎస్ఆర్పి నరేంద్ర గౌడ్, ఎన్ఎఫ్ఏ నాగరాజులు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొట్టాలచెరువు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విభాగం రైతు సాధికార సంస్థ ఆద్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాబాలు తెలిపారు. ఆవుమూత్రం, ఆవుపేడ ద్వారా ఘన, ద్రవ జీవామృతాలు తయారు చేసి చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అన్వర్, శివనాయక్, అశోక్, మహెబుబ్, సయ్యద్, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం కొలిమిగుండ్ల సీఐ రమేష్బాబు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ విదా ్యర్థి దశ నుంచే సమాజం పై అవగాహన కలిగి ఉండాలని మరియు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ఆలోచ నలు, మంచి విద్యాబుద్ధులు కలిగి ఉండాలని ఆయన సూచిం చారు. విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని సీఐ రమేష్బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాణిలక్ష్మీబాయి ఆత్మ రక్ష పరిశీలన - ఆత్మరక్షణ

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

రాణి లక్ష్మీ ్మబాయి ఆత్మరక్షణ పరిశీలన ఆత్మరక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఆదర్శ పాఠశాలలు, మున్సిపల్ పాఠశాలలు, సామాజిక సంక్షేమ పాఠశాలలు, గిరిజన సంక్షేమ మరియు హైస్కూల్స్ ప్లస్ పాఠశాలల్లో 6 నుండి 9వ తరగతి చదువుతున్న 61197మంది విద్యార్థినిలకు, బాలికా విద్యార్థులకు రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షణ పరిశీలన, ఆత్మరక్ష ప్రశిక్షణ్ పథకం కింద 20 సెషెన్స్ కింద కరాటే లేదా టైక్వాండో వంటి స్వీయ రక్షణ కళల్లో శిక్షణ ఇచ్చుటకు ఇండియన్ కంపెనీస్ యాక్టు 1956 లేదా ఇండియన్ కంపెనీస్ యాక్టు 2013 లేదా 1860 లేదా 1882 ప్రకారం రిజిష్టర్కాబడిన సొసైటి లేదా ట్రస్ట్ నుండి స్వీయ రక్షణ కళల్లో ఫిబ్రవరి 1 నాటికి కనీసం 3 సంవత ్సరాల నుండి ఉనికిలో ఉండి విద్యార్థినిలకు శిక్షణ ఇచ్చుచున్న సంస్థల నుండి 460 పాఠశాలల్లో గల విద్యార్థినిలకు శిక్షణ ఇచ్చుటకు ధరఖాస్తులు కొరుతున్నారు. వివరాలకు హెచ్టిటిపిఎస్//ఆర్వీఎంఎస్ఎస్ఏకెకర్నూలు. బిఎల్ఓజిఎస్పిఓటి. వెబ్సైట్ నందు టెండర్ అప్లికేషన్ ఫారం మరియు ఇతర ధృవపత్రాలు ప్రింట్ తీసుకొని పూర్తిచేసిన ధరఖాస్తులను 6-02-2025 నుంచి 10-02-2025 సాయంత్రం లోపు సమగ్ర శిక్షాకార్యాలయం కర్నూలు కలెక్టర్ కాంప్లేక్ సముదాయం నందు గల టెండర్ బాక్స్ నందు నేరుగా అందజేయాలన్నారు.

# మూడేళ్ల తరువాత అబ్బురపర్చే గ్రామీణ క్రీడలు వచ్చేసాయి..!

**- 12నుంచి శుభారంభం - మూడు రోజుల పాటు అలరించనున్న క్రీడలు - సాంస్కృతిక కార్యక్రమాలు**

**కోడుమూరు,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి తిరుణాల సందర్భంగా నిర్వహించే గ్రామీణ క్రీడల కార్యక్రమాలకు సర్వం సిద్ధం చేశారు. గత మూడేళ్ల పాటు కల తప్పిన క్రీడలకు మళ్లీ వాటికి పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. ఈ కలయికతో గ్రామస్థుల సహాయ సహకారాలతో పాటు స్థానిక పోలీసుల ప్రోత్సాహంతో క్రీడా కార్యక్రమాలను ఈ నెల 12 వ తేది నుంచి 14వ తేది వరకు నిర్వహించేందుకు శుభారంభం చేయనున్నారు. ఇక్కడ జరిగే గ్రామీణ క్రీడలతో పాటు సాంస్కృతిక పోటీలు జిల్లాలో మరెక్కడా.. జరగవనేది అందరికీ తెలసిందే. గత వైభవాన్ని మళ్లీ చాటాలనే లక్ష్యంతో నిర్వాహకులు అందరినీ అబ్బురపర్చే విధంగా క్రీడా కార్యక్రమాలను సమయాత్తం చేసేందుకు నిమగ్నం అయ్యారు.

**12 న స్లోసైకిల్ రేస్‌తో గ్రామీణ క్రీడలు ఆరంభం :** ఈ పోటీలను స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర నుంచి సంత మార్కెట్ వరకు స్లోగా వెళ్లే సైకిల్ రేస్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలల్లో విజేతలైన వారికి ప్రథమ బహుమతిని గోట్ల విజయ్‌బాబు కొత్త సైకిల్‌ను అందజేయనున్నారు. అదే విధంగా రెండవ స్థానంలో వచ్చిన విజేతకు వైష్ణవి పెయింట్స్ వారు రూ.3016లను అందజేయనున్నారు. అదే విధంగా మూడవ స్థానం సంపాదించిన విజేతకు బిందే రాము రూ.2016లను అందజేయనున్నారు. అదే విధంగా అదే రోజున స్థానిక ధీక్షా ఇంగ్లీష్ పాఠశాలల్లో చదరంగం పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను జూనియర్,సినియర్ విభాగాలల్లో జరిపిస్తున్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు అనంతరం పురం జిల్లా ముదిగుబ్బ సి.ఐ శ్యామ్‌రావు నగదు బహుమతులను అందజేయనున్నారు. అలాగే ఆ తరువాత జిల్లా స్థాయి కబాడీ పోటీలను స్థానిక సంత మార్కెట్ మైదానంలో నిర్వహించనున్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను అందించడం జరుగుతోంది. ఈ పోటీలల్లో ప్రథమ స్థానంను గెలిచిన జట్టుకు రూ.20,016లను కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న,రెండవ బహుమతిని పంచాయతీ వార్డు సభ్యులు లింగమూర్తి రూ.10,016లు,మూడవ బహుమతిని,మూడవ బహుమతిని ఉపసర్పంచ్ కురువ మాదులు రూ.5016లను అందించనున్నారు. అలాగే అదే రోజున ఇస్కాన్ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నారు.

**13న రాయలసీమ జోన్ స్థాయిలో ఓపెన్ షటీల్ బ్యాట్మింటన్ పోటీలు :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 13వ తేదిన షటీల్ బ్యాట్మింటన్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సాహకాలను మా విజయ ఆసుపత్రి,జగధీష, గోవర్ధన్,మల్లికార్జున,మిస్కిన్ ఆదిశేషులు, ఎం.నీలకంఠలు అందజేయనున్నారు. అదే విధంగా ఎస్సార్ఎస్ మొబైల్ వారి ప్రోత్సాహంతో గోనెసంచితో పరిగెత్తే పోటీలు జరుగనున్నాయి. ఈ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను అందించనున్నారు. అదే రోజున స్థానిక ఫోటో గ్రాఫిక్ అసోసియేషన్ ప్రోత్సాహంతో పొట్టేళ్ల పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన వాటికి మొదటి బహుమతిగా రూ.10,000లు, రెండవ బహుమతిగా రూ.7,500లను,మూడవ బహుమతిగా ,రూ.5,000లను అందజేయనున్నారు. అదే విధంగా అదే రోజున జిల్లా స్థాయి బాలుర విభాగంలో వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలల్లో విజేతలైన వారికి పోలీస్ సర్కిల్ వారు నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. అలాగే బాలికల విభాగంలో జరిగే వాలీ బాల్ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు నగదు బహుమతులను అందిస్తున్నారు. అదే రోజునే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రుచి తిండి వీరుల పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన వారికి ఆర్యవైశ్య సంఘం వారు నగదు బహుమతులను అందించనున్నారు.

**14న తప్పెట పోటీలు :** ఈ క్రీడల్లో అందరినీ ఒక వూపు ఊపే తప్పెట పోటీలను కూడా నిర్వహిస్తున్నారు. అదే రోజున చిన్నారి ముద్దుపాపల పోటీలు,ముగ్గుల పోటీలు జరుగనున్నాయి. అదే విధంగా మహిళలకు మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి లింగం బాలక్రిష్ణయ్య నగదు బహుమతులను అందిస్తున్నారు. అదే రోజు రాత్రి అందరూ ఎదురు చూస్తే డాన్స్.. డాన్స్ హంగామా పోటీల నిర్వహణతో గ్రామీణ క్రీడలు ముగియనున్నాయి. ఈ పోటీలల్లో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు ఆడే ఆటలు అందరినీ మంత్రముగ్దులను చేయనున్నాయి.

## డ్రైవింగ్ అనేది మంచి అనుభూతిగా మిగిపోవాలి

**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



డ్రైవింగ్ అనేది ఓ మంచి అనుభూతిగా మిగిలిపోవాలే కాని, జీవితాలల్లో మాయని మచ్చగా, తీరని లోటుగా మారకూడదని ఎస్ఐ లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో గురువారం రాష్ట్రీయ చలాక్ ఏక్త మంచ్ యూనియన్ ఆధ్వర్యంలో గురవారం డ్రైవింగ్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ కేక్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదం..చట్టరీత్యా నేరమన్నారు. చిన్నపాటి ఏమరపాటు, నిర ్లక్ష్యం కూడ పెను ప్రమాదాలకు కారణమవుతుతందన్నారు. మీ ముందు వెళ్లుతున్న వాహనంలోని డ్రైవర్ హఠాత్తుగా బ్రేకులు వేసినట్లైతే ప్రమాదం జరగవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రమేష్ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఖజా, ఉపాధ్యక్షుడు దేవవరం, సెక్రటరీ షేక్ ఖాంద్‌భాష, కోశాదికారి గణపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సైయ్యద్ మహ్మద్‌బాష, జాయింట్ సెక్రటరీ షేక్ ముర్తూజా వలి, సెక్రటరీ హర్షపోగు సునీల్, కన్వీనర్ దానమయ్య, డ్రైవర్లు పాల్గొన్నారు.

## మంచి విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలి

**- కర్నూలు కతోలిక పీఠాధిపతి డా.ఘనగోరంట్ల జా ్వన్నేసు**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి06, ప్రభాతవార్త;** నేటి సమాజంలో విద్యార్థులకు మంచి విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించినప్పుడే వారి జీవితం బంగారు భవిష్యత్‌గా మారుతుందని కర్నూలు కతోలిక పీఠాధిపతి (బిషఫ్) డాక్టర్ ఘన గోరంట్ల జ్వాన్నేసు అన్నారు. గురువారం ఆదోనిలోని మండిగిరిలో ఉన్న సెయింట్ జోసెఫ్ పాఠశాల హైస్కూల్ నూతన అదనపు గదులను ఆయన ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం సిస్టర్ సుజానా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభు ప్రభూ అని అని సంబోధిస్తే మోక్షరాజ్యం చేరలేరని, ఆయన మాటలను ఆలకించి హృదయంలో పధిలపరు చుకున్నప్పుడే జీవితాల్లో శాంతి, సమాధాలు ఉండడంతో పాటు మోక్ష రాజ్యానికి వారసులవుతారన్నారు. నాణ్యత గల విద్యను అందించే ఆదర్శ పాఠశలలుగా రూపొందాలన్నారు. కష్టపడి కాకుండా విద్యార్థులు ఇష్టంతో చదివినప్పుడే అనుకున్న శిఖరాలు చేరుకోవడం సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండిగిరి బాలయేసు చర్చి విచారణ గురువు డీన్ ఫాదర్ కోలా విజయరాజు, ఎస్‌జేటీ ప్రొవెన్షియల్ హెడ్ సిస్టర్ విజయరాణి, పాఠశాల కరస్పాండెంట్ రోజీషెల్డానా, పార్మర్ సుపీరియర్ సిస్టర్ జీన్, సెల్వరాణి, పెద్దకడబూరు, విరుపాపురం విచారణ గురువలు సంజీవ్, జోసెఫ్, సురేష్, రాజేష్, జోసెఫ్, మధు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చొరవతో ప్రధాన రహదారిలో నూతన సీసీ రోడ్డు

**- దాదాపు రూ.1.10కోట్లతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం**
**- సీసీ రోడ్డు నిర్మాణంతో భారీ వాహనాల దారి మళ్లింపు**

**నంద్యాల, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త ప్రతినిధిః**



రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చొరవతో బనగానపల్లె మండలంలోని కైప గ్రామంలో గల ప్రధాన రహదారి వెంట నూతన సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. ఇందుకు దాదాపు రూ.1.10కోట్లు నిధులను వెచ్చించి నిర్మాణ పనులు చేపట్టారు. కావునా కైప మీదుగా వెళ్లే భారీ వాహనాలు దారి మళ్లించి నందవరం, టంగుటూరు మీదుగా వెళ్లాలని గ్రామస్తులు తెలిపారు. ఇందులో భాగంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న విద్యుత్ స్తంభాలను కూడా విద్యుత్ అధికారులు మార్చారని వారు తెలిపారు. అదే విధంగా తమ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రధాన రహదారి గుంతలమయం కావడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొనింద న్నారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో రూ.1.10కోట్లు మంజూరు చేయించి సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని వారు ఆనందం వ ్యక్తం చేశారు. ఇందుకు తమ గ్రామం, ప్రజల తరుపున మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి అలాగే గ్రామ టీడీపీ యువనాయకుడు మొదుళ్ల రఘునాథరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు. వాహనదారులు బనగానపల్లె నుండి కైప మీదు నంద్యాలకు వెళ్లే భారీ వాహనాలు నందవరం, టంగుటూరు మీదుగా నంద్యాలకు వెళ్లాలని, నంద్యాల నుండి కైప మీదుగా బనగానపల్లెకు వచ్చే భారీ వాహనాలు నంద్యాల టంగుటూరు మీదుగా నందవరం చేరుకుని బనగానపల్లెకు వెళ్లాలని ఇందుకు భారీ వాహనదారులు సహకరించాలని కోరారు.

## ఎన్టీఆర్ హయంలోనే బిసిలకు గుర్తింపు



**కోడుమూరు,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత పరిపాలన సాగించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు హయం నుంచే బడుగు,బలహీన వర్గాలకు సముచిత స్థానం దక్కిందని కోడుమూరు తెలుగుదేశం పార్టీ నాయకులు బి.గోపాల్‌నాయుడు,బడేసా గౌడ్,రవీంద్రగౌడ్‌లు గుర్తు చేశారు. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు వైసీపీ పార్టీ చేసిన ఆరోపణలపై స్పందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. వైసీపీ హయమంతా విధ్వంస పాలన సాగిందన్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు వైసీపీ నేతలు సాగించిన దౌర్జన్యాలు,దాడులు చేసిన వాటిని ఇంకా మరువలేదన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనల్లో బిసిలకు చేసింది ఏదీ ఎద్దవాచేశారు. ప్రస్తుతం కూటమి పాలనల్లో అమలుపర్చే సంక్షేమ పథకాలల్లో బిసిలకు ప్రత్యేక స్థానం కల్పిస్తోందన్నారు. అంతే గాక రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే మద్యం టెండర్లల్లో గీతా కులాలకు పది శాతం మద్యం టెండర్లు కల్పించడమే గాక ప్రభుత్వంకు చెల్లించే టాక్స్‌లో 50 శాతం మేరకు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం వెసలు బాటు కల్పించందన్నారు. గత వైసీపీ పాలనల్లో అంతా ఒకే సామాజిక వర్గాలకే పాలన అందించారని ఆరోపించారు. ఆ ప్రభుత్వ వైఖరి అనుసరించినన వైఖరి మూలంగానే ఎన్నికల్లో బడుగు,బలహీన వర్గాల ప్రజలంతా తగిన గుణపాఠం అందించారన్న విషయాన్ని గమనించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు శంకర్‌రెడ్డి,సెంట్రింగ్ క్రిష్ణ,వర్కూరు క్రిష్ణ,గిడ్డయ్య,బ్రిటీష్ రాముడు,ఎరుకలి చెరువు రాముడులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో గుంతకల్ స్కై లెవన్స్ విజయం

**పత్తికొండ,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** పట్టణంలో జరుగుతున్న కె.ఈ.మాదన్న సైత్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా కోవెంటెక్ జూనియర్స్ వర్సెస్ గుంతకల్ స్కై లెవెల్ మధ్య జరిగిన మ్యాచ్‌లో గుంతకల్ టీం విజయం సాధించింధి. మధ్యాహ్నం జరిగిన తాడిపత్రి వర్సెస్ హోస్పేట్ మధ్య జరిగిన మ్యాచ్‌కి ముఖ్య అతిథులుగా కామినేని,శ్రీరామ హాస్పటల్ కార్డియాలజిస్టు చెరుకు రాఘవేంద్ర మరియు పత్తికొండ సిఐ జయన్న హాజరయ్యారు. మ్యాచ్‌లో అధ్భుతంగా ఆడిన గుంతకల్ ప్లేయర్ త్యాగరాజుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ డాక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్‌గా ఎద్దులదొడ్డి శ్రీను, సుంకన్న, శ్రీరామ హాస్పటల్ యం.డి.నీఈలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి 9వ ర్యాంక్

**నంద్యాల, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త ప్రతినిధిః**



కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కా ్యబినెట్‌లో మంత్రులుగా కొనసాగుతున్న వారి పనితీరును బట్టి ర్యాంక్‌లను ప్రకటించారు. ఇందులో భాగంగా గత డిసెంబర్ నాటికి వేగవంతమైన ఫైల్స్ క్లియరెన్స్ ఆధారంగా మంత్రుల పనితీరును సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన రా ్యంక్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి 9వ ర్యాంక్ దక్కించుకున్నారు. స్వయనా రా ష్ట్ర ముఖ ్యమంత్రి చం ద్రబాబు నాయుడు మన మంత్రి పనితీరును గుర్తించి 9వ ర్యాంక్‌ను కట్టబెట్టడంతో నియోజకవర్గ ప్రజలు ఆనందం వ ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుపుతారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కుటుంబ నియంత్రణతో మహిళ ఆరోగ్యం పదిలం..

**కోసిగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించడం ద్వారా మహిళ ఎంతో ఆరోగ్యం ఉండడమే కాకుండా పుట్టబోయే బిడ్డ కూడా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ప్రముఖ వైద్యులు డాక్టర్ రఘు అన్నారు.. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ అధికారి డాక్టర్ మనోజ్‌కుమార్‌అధ్యక్షతన గర్భవతులకు, బాలింతలకు కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా డాక్టర్‌రఘు మాట్లాడుతూ పెళ్లైన తరువాత కనీసం రెండు సంవత్సరాలు పాటు పిల్లలు కలగకుండా ఉండేందుకు నిరోధ్ లేదా గర్భ నిరోధక నోటిమాత్రలు వాడాలన్నారు..ముఖ్యంగా తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల ద్వారా బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం ఎడమ పాటించాలన్నారు..కాన్పు జరిగిన వెంటనే పిపిఐయుసిడి పద్ధతి ద్వారా కనీసం 10 సంవత్సరాలు వరకు బిడ్డలు కలగకుండా జాగ్రత్త వహించవచ్చునని తెలిపారు..పిల్లల మధ్య ఎడం కావాలనుకునే వారు గర్భ నిరోధక అంతర్ సూది మందును వేసుకోవాలని, గర్భం ధరించిన వెంటనే మహిళా ఎఎన్ఎంవద్ద నమోదు చేయించుకుని నెలకు నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.. కాన్పు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసి108 అంబులెన్సు వాహనాన్ని ఉపయోగించుకుని తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు జరిగేటట్లు జాగ్రత్త పడాలన్నారు..కాన్పుఅయిన తరువాత తల్లి, బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనంలో తిరిగి వెళ్లవచ్చునని తెలిపారు..ఈ సమావేశంలో డాక్టర్లు రజిత, సామాజిక ఆరోగ్య అధికారి పూర్ణిమ, శంకరమ్మ, సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ప్రొజెక్షనిస్టు ఖలీల్, తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**పాములపాడు (రూరల్), ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** పాములపాడు మండల పరిధిలోని భానుముక్కల టర్నింగ్ సమీపంలో రెండు మోటార్ సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు వ్యక్తులు గాయాలు కాగ ఒక్క వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల మేరకు పెద్దకడుమూరు మండలం గట్టిపాడు గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, నరసింహారెడ్డితో పాటు రెండు సంవత ్సరాల బాబుతో మోటార్ సైకిళ్‌పై శ్రీశైలం వెళ్తుండగా ఆత్మకూరు వైపు నుండి ఎర్రగూడూరు గ్రామానికి చెందిన వ్యక్తి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా రెండు మోటార్ సైకిళ్లు ఢీకొనడంతో కృష్ణారెడ్డికి తీవ్రగాయాలు అయ్యాయి. 108 వాహనం ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరగలించగా ప్రథమచికిత్సచేసి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స ంఘటన స్థలాన్ని పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు చేరుకొని విచారణ చేపట్టారు.

## జాతీయస్థాయిలో గురురాజ విద్యార్థుల ప్రతిభ



**నంద్యాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** క్రీడా పోటీల్లో జాతీయ, రాష్ట్రస్థాయిల్లో గురురాజ విద్యార్థులు ప్రతిభ చూపారు. 2024-25 విద్యాసంవత్సరంలో వివిధ రకాల క్రీడాపోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పతకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత ్సరంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వివిధ రకాల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో తమ పాఠశాల క్రీడాకారులు పాల్గొని జిల్లా నుండి జాతీయ స్థాయి విజేతలుగా నిలిచారన్నారు. ఈపోటీల్లో 45 మంది క్రీడాకారులు విజేతలుగా నిలిచారన్నారు. అండర్-14, అండర్-17 బాల బాలికల విభాగాల్లో నిర్వహించిన త్రోబాల్, ఫుట్‌బాల , బాల్‌బ్యాడ్మింటన్, ఖోఖో, సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్, ఫెన్సింగ్, చెస్ పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ చూపుతూ విజేతలుగా నిలిచారన్నారు. క్రీడాపతకాలు సాధించడంలో ప్రథమస్థానం గురురాజ విద్యార్థులకే సాధ్యమయిందన్నారు. అనంతరం పతకాలను సాధించిన విద్యార్థులు షేక్షావలిరెడ్డి అభినందించారు.

## రైతుల వివరాలు నమోదు చేయాలి

**-మండల వ్యవసాయాధికారి జీరాగణేష్**

**మంత్రాలయం,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో రైతుసేవా సిబ్బంది అగ్రిస్టాక్ ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్‌నందు రైతుల వివరాలను నమోదు చేయాలని మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ అన్నారు.గురువారం ఆయన పా త్రికేయులతో మాట్లాడుతూ రైతులకు ఆన్‌లైన్ గుర్తింపు నంబర్ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు.ఇందుకోసం ప్రత్యేక ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు.కావున ఈ కార్డు కొరకు ఫార్మర్ రిజిస్టర్‌లో నమోదు చేసుకున్న రైతులకు 11 అంకెలతో ప్రత్యేక స ంఖ్యను కేటాయిస్తారన్నారు.వాతావరణ మార్పులపై రైతులకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తారన్నారు.పంటనష్టం,ప్రకృతి వైపరిత్యాలు,భీమా పరిహారంలో ఈ గుర్తింపుకార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కావున రైతులందరూ ఈ కార్డుకొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆధార్‌కార్డు,పొలం పాస్‌బుక్ లేదా 1బి ఆధార్‌లింక్ ఉన్న మొబైల్ నంబర్‌తో స్థానిక రైతుసేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు.కావున రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు.. ఎంపిక

**రుద్రవరం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా రుద్రవరం ఆదర్శ పాఠశాల ఆణిముత్యాలైనటువంటి విద్యార్థినిలు పిడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కడప జిల్లా మైదుకూరులో ఈనెల 3, 4 తేదిల్లో జరిగిన రాష్ట్రస్తాయి జంప్‌రోప్ పోటీల్లో స్పందన, రాజేశ్వరీ, నర్మద, వర్షిత గోల్డ్‌మెడల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు గురువారం తెలిపారు.ఈ సందర ్భంగా ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడాలకు మా ఆదర్శపాఠశాల ఆణిముత్యాలు అయినటువంటి మా విద్యార్థినిలు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశామన్నారు. ఈనెల 11న మహారాష్ట్ర నాసిక్‌లో జరిగే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని పిడి శ్రీనివాసులు అన్నారు. ఎంతో కష్టపడి, ఎంతో నైపుణ్యతతో కోచింగ్ ఇచ్చిన పిడి శ్రీనివాసులును ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## వెల్దుర్తి మండల బిజెపి అధ్యక్షురాలిగా శాంతి

**వెల్దుర్తి,ఫిబ్రవరి6,ప్రభాతవార్త :**

వెల్దుర్తి మండల బిజెపి అధ్యక్షురాలిగా ఉప్పరి శాంతిని ఎన్నుకున్నారు.కర్నూలులో నిర్వహించిన సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ పరమహంస ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో వెల్దుర్తి మండల బిజెపి అధ్యక్షురాలిగా యు.శాంతిని నియమించారు.ఈ సందర్భంగా ఆమె గురువారం మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తామన్నారు.గ్రామ గ్రామాన కమిటీలు వేస్తామన్నారు.

## ఇంటిస్థలం గృహానికి రూ.5లక్షలు కొత్తరేషన్‌కార్డులు ఇవ్వాలనీ తహశీల్దార్‌కు వినతి

**పగిడ్యాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

అర్హులందరికీ ఇంటి స్థలం గృహనిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరు చేయడంతో పాటు రేషన్‌కార్డు ఇవ్వాలనీ కోరుతూ పగిడ్యాల తహశీల్దార్ శివరాముడుకు ఎంసిపిఐ (యు) డివిజన్ నాయకులు పి.మరియస్వామి ,ఎల్.శ్రీనివాసులు, ఏ కృష్ణ శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8నెలలు కావస్తున్నా సూపర్ సిక్ ్స హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలంచెందిందన్నారు. గ్రామాల్లో 3సెంట్ల స్థలం రూ.4 లక్షలరూపాయలు, కొత్తరేషన్ కార్డులు తల్లికి వందనం ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు ఇస్తామనీ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి రైతుకు రూ. 20వేలు, అకౌంటులో వేస్తామనీ, ప్రతి మహిళకు నెలకు రూ. 1500లు సంవత్సరానికి మూడు సీలిండర్లు మహిళలకు ఉచిత బస్సు సూపర్ సిక్స్‌లో భాగంగా నేటికీ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలనీలేనిచో వామపక్షపార్టీలు రాష్ట్రవ్యాప్తంగా పోరాటంలో భాగంగా ఎంసిపిఐ యు ధర్నాలు చేస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామనీ వారు హెచ్చరించారు.

## స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన తహశిల్దార్

**మంత్రాలయం,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్లి గ్రామంలో ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని మండల తహశిల్దార్ సల్కాపురం రవి గురువారం పరిశీలించారు.గ్రామంలోని స.నం 113లో ఉన్న సుమారు 1.50 ఎకరముల స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలన చేశారు.ఈ స్మశానం దళితుల కాలనీ పక్కలోనే ఉన్నట్లు గుర్తించారు.గ్రామానికి చెందిన దళితులు,అగ్రకులాల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ స్థలాన్ని పరిశీలించారు.అదేవిధంగా స.నం 125,126లో 3.5 ఎకరముల పోరంబోకు భూమిని కూడా పరిశీలించారు.ఈరెండు భూములపై సమగ్ర నివేదిక తయారుచేసి స్మశాన వాటిక స్థల సమస్యను పరిష్కరిసా ్తమని తహశిల్దార్ హామీ ఇచ్చారు.వీరివెంట విఆర్ఓ భీమన్న,మండల సర్వేయర్ అశోక్ గ్రామసర్వేయర్ నవీన్ తదితరులు ఉన్నారు.

## బుడగజంగాల కాలనిలో మురికి కాల్వ నిర్మాణాలకు భూమి పూజ చేసిన సర్పంచ్

**కోడుమూరు,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలోని 19వ వార్డులోని బుడగజంగాల కాలనిలో గురువారం మురకి కాల్వ నిర్మాణాలకు సర్పంచ్ భాగ్యరత్న భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనిల్లో మురికి కాల్వలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఇది వరకే తమ దృష్టికి తెచ్చారన్నారు. ప్రస్తుతం విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులతో కాల్వల నిర్మాణాలను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.హేమాద్రిరెడ్డి,మాజీ సర్పంచ్‌లు సి.బి లత,కె.యి. రాంబాబు,కె.మధుసూదనరెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంద్రయ్య,పంచాయతీ వార్డు సభ్యులు నరేంద్ర,షఫీ,రామచంద్రుడు,కాలనీ వాసులు ఎల్లప్ప,పెద్ద అంజనప్ప,సిరిగిరి మద్ది,పవనపు రంగన్న,రేవల్లి శెట్టి,సిరువాటి వెంకటేష్,ఈ భూతి రంగన్న,సిరిగిరి సుంకన్న,తిమ్మప్ప,కొండపల్లి రాముడు,సిరిగిరి శ్రీకాంత్,కడమంచి రాము,ఎడవల్లి బాలు,మోతే పెద్దన్న,ఈ భూతి మారేష్,ప్రసాదం జమ్మన్న,సిరిగిరి మద్దిలేటి,కడమంచి జమ్మన్న,తిప్పయ్య,దూమం తిమ్మప్ప,సుధాకర్,సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జడ్‌పిసిఈఓను కలిసిన వైసిపి మండల కన్వినర్

**- రెగ్యులర్ ఎంపిడిఓను నియమించండి**
**- జిల్లా పరిషత్ పాఠశాల కాంపౌండ్ వాల్‌కు నిధులు ఇవ్వాలని వినతి**



**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** వైసిపి మండల కన్వినర్ రామ్మోహన్‌రెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు జాముమూకయ్యలు మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు జడ్‌పిసిఈఓ నారపురెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎంపిడిఓ కార్యాలయానికి గత కొంతకాలంగా రెగ్యులర్ ఎంపిడిఓ లేదని తక్షణమే రెగ్యులర్ ఎంపిడిఓను నియమించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణాకి నిధులు కేటాయించాలని జడ్‌పిసిఈఓకు విన్నవించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి రెగ్యులర్ ఎంపిడిఓతో పాటు కార్యాలయానికి పూర్తిస్థాయి సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకుంటామని అలాగే జిల్లా పరిషత్ పాఠశాలకు నిధులు కేటాయించడంపై జడ్‌పిసిఈఓ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ జయరాముడు,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ,పంచాయతీ రాజ్ ఏఈలు పాల్గొన్నారు.

## వంటగది లేక ఏజెన్సీలు అవస్థలు

**- పాడుబడిన చీకటి గదిలోనే వంటలు**



**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** మండల పరిధిలో గవిగట్టు ప్రాథమిక,జిల్లా పరిషత్ పాఠశాలలకు సరైన వంట గది లేకపోవడంతో విద్యార్థులకు వంటలు చేసేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నామని పాఠశాల వంట ఏజెన్సీలు నరసమ్మ,రంగమ్మలు గురువారం విలేకర్ల ముందు వాపోయారు. గత్యంతరం లేక పాడుబడిన వెలుతురు సరిగా లేని చీకటి గదిలోనే వంటలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పొగ బయటకు వెళ్లక తీవ్ర అవస్థలు పడుతున్నామన్నారు. రెండు పాఠశాలలకు కలిపి చిన్న గది ఉండడం వల్ల విద్యార్థులకు సకాలంలో వంటలు చేయలేకపోతున్నామని విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని మండల విద్యాధికారులు వంటగది నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై పలుమార్లు పాఠశాల హెచ్‌ఎంలకు తమ సమస్యను తెలపడం జరిగిందని మండల విద్యాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

## ఎస్టీయు జిల్లాస్థాయి ఉద్యమ శిక్షణ తరగతులు



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** ఎస్టీయు జిల్లాస్థాయి ఉద్యమ శిక్షణ తరగతులు ఈనెల 8, 9 తేదిల్లో స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు. గురువారం ఎస్టీయు భవన్ నందు వారు మాట్లాడుతూ ఈశిక్షణ తరగతుల్లో రిసోర్స్‌పర్సన్‌లుగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయి శ్రీనివాస్, ఎం రఘునాథ్‌రెడ్డిలు రాష్ట్ర పూర్వపు అదృక్ష ప్రధాన కార్యదర్శులు ఈ షణ్ముర్తి, హెచ్ తిమ్మన్న, జిల్లా గౌరవ అధ్యక్షులు సి రమేష్, సిపిఐ కార్యదర్వి గిడ్డయ్య తదితరులు పాలొ ్గంటారన్నారు. శిక్షణలో ఎస్టీయు ఉద్యమ చరిత్ర, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, విద్యారంగ తాజా పరిస్థితులు, ఉద్యమాల నిర్వహణ, సెలవు, నిబంధనలు, పెన్షన్ నిబంధనలు, సిసిఏ నిబంధనలు, నాయకత్వ లక్షణాలు తదితర వాటిపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఉన్నటువంటి రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర/జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు, అన్ని మండల/పురపాలక/నగరపాలక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, పదవీ విరమణ చెందిన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో గోవిందు, నాగేశ ్వర్‌రావు, సుధీర్, సురేష్, సుంకన్న, మూర్తి జావలి పాల్గొన్నారు.

## లేగదూడల పోషణ

**- ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**రుద్రవరం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** లేగదూడల పోషణ వారి ఆరోగ్యం పట్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నంద్యాల జిల్ల పశుసంవర్ధకశాఖ అధికారి, వైద్యాధికారి డి గోవిందనాయక్ కర్నూలు జిల్లా పశుగణన అభివృద్ధి సంస్థ ఉప సంచాలకులు కె రాజశేఖర్ తెలిపారు. మండలంలోని యర్రగుడిదిన్నె గ్రామంలో గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో లేగదూడకు తీసుకోవాల్సిన ఆరోగ్యజాగ్రత్తలు, పోషణ వాటిలో వచ్చే వ్యాధులు తదితర అంశాలు రైతులకు సలహాలు సూచనలు చేశారు. ఈసందర ్భంగా ఆరోగ్యంగా ఉన్న లేగదూడల యజమానులకు బహుమతులను ప్రధానం చేసి వాటి పెరుగుదలకు కావాల్సిన మందులను సరఫరా చేశారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ ఉపసంచాలకులు రమణయ్య, చాగలమ ర్రి, ఆళ్లగడ్డ, రుద్రవరం సహాయ సంచాలకులు వరప్రసాద్, కొండారెడ్డి, గిడ్డయ్య, ఎంపీడిఓ భాగ్యలక్ష్మి, పశువైద్యాధికారులు మనోరంజన్, ప్రతాప్, చంద్రమోహన్, బాలాజీ నాయక్, శ్రీనివాసులు, లేగదూడల రైతులు, ఎఎస్‌ఏలు, గోపాలమిత్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏవరి విధులు వారు సక్రమంగా నిర్వహించాలి



**రుద్రవరం, ఫిబ్రవరి 6, ప్రభతవార్తః** మండల పరిధిలోని కొండమాయపల్లె గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సిడిపిఓ తేజేశ్వరీ గురువారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రికార్డులను తనిఖీచేసి అంగన్‌వాడీ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఏవరి విధులు వారి సక్రమంగా నిర్వహించాలన్నారు. అలాగే పిల్లలకు మంచి ఆటపాటలతో బోధన చేస్తు పౌష్టికాహారంతో కూడి ఆహారాన్ని అందించాలన్నారు. గర్భవతులకు, బాలింతలకు పంపిణిచేసే సరుకుల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవాలన్నారు. ఏవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే అలాంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## పురుగుల మందు పిచికారిచేస్తు అస్వస్థత

**రుద్రవరం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః**

మండలంలోని నాగులవరం గ్రామంలో పంట పొలాలకు పురుగుమందును పిచికారి చేస్తు ఇద్దరు వ్యక్తులు గురువారం అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన వ్యక్తులను చుట్టుపక్క పొలాల రైతులు గమనించి చికిత్స నిమిత్తం 108 ప్రభుత్వ వాహనం దా ్వరా నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు వారి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

# వైసిపి నుండి టిడిపిలో.. చేరిక..!



**మంత్రాలయం,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన వైసిపి కార్యకర్తలు గురువారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సమక్షంలో వీరు టిడిపి పార్టీలో చేరారు.మంత్రాలయం పట్టణానికి చెందిన సుమారు 50 కుటుంబాలు పార్టీలో చేరారు.వీరికి రాఘవేంద్రరెడ్డి టిడిపి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి ఆకరితులై పార్టీలో చేరినట్లు కార్యకర్తలు తెలిపారు.మీకు టిడిపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి,రాకేష్‌రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు వరదరాజు, ఎఎస్ఎంసి ఛైర్మెన్ మఠ్రి నతానియేలు,గుడిసె రాజన్న,రఘు,డిసి తిమ్మప్ప,శివ,దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన వారికి వైసిపికి సంబంధం లేదు

**- మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భీమయ్య**

**మంత్రాలయం,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** నిన్న అనగా గురువారం టిడిపిలో చేరిన వారికి వైసిపి పార్టీకి ఎటువంటి సంబంధం లేదని మంత్రాలయం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన పాత్రికేయు సమావేశంలో మాట్లాడుతూ మంత్రాలయం పట్టణం వైసిపి పార్టీకి చెందిన సుమారు 50 కుటుంబాలు టిడిపి



పార్టీలో చేరాయనడం టిడిపి నాయకులకు సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి నేటివరకు ఏఒక్క వైసిపి కార్యకర్త కూడా టిడిపి పార్టీలో చేరలేదన్నారు. పార్టీకి సంబంధం లేని వ్యక్తులను,ఉపాధి కూలీలకు పార్టీ కండువాలు కప్పి టిడిపి పార్టీలో చేరారని అసత్య ప్రకటనలు ఇస్తున్నారని మండిపడ్డారు.కావున ఇప్పటికైనా టిడిపి నాయకులు అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు మల్లికార్జున,ఉపసర్పంచ్ పరమేష్,శివకుమార్,జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి-ఏఎస్‌పి



**నంద్యాల హాస్పటల్,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మీ జీవితాలు నాశనం చేసుకోవద్దని నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ మందా జావలి అల్ఫన్ తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముద్రించిన డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం అనే పోస్టర్లను ఏఎస్‌పి విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు కొంత మంది యువత డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని దీంతో వరి కుటుంబాలు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యువత ఇది గ్రహించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిత్తు గురించి ఆలోచించాలని అప్పుడే ఇఇలాంటిఇ వాటికి దూరం కావచ్చన్నారు. డివైఎఫ్ఐ ఇలాంటి కర్యక్రమం చేపట్టడం హార్షణీయమన్నారు. అనంతరం పట్టణ కార్యదర్శి మధుశేఖర్ మాట్లాడుతు దేశ భవిషత్తు అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందని డ్రగ్స్ బారిన పడి చెడిపోకుండా ఉండాలని, దేశంలో వివిధ రంగాలలో రాణించాలంటే యువత మేదస్సు, నైపుణ్యత అవసరమని దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువతలో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సాయి, మార్బ్ స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాన్‌హోల్ సమస్యను పరిష్కరించని మున్సిపల్ అధికారులు

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః**



జోహరాపురం 18వ వార్డు రైస్‌మిల్లు ఆఫీసు సర్కిల్ దగ్గర మ్యాన్‌హోల్ పగిలిపోయి చాల రోజులు కావస్తున్నా వచ్చిచూసి వెళ్తున్నారు కానీ సమస్యను పట్టించుకుని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, వార్డు కార్పొరేటర్ సమస్యలవైపు కన్నెత్తి చూడడం లేదని ఇప్పటికే ఈమ్యాన్‌హోల్ వల్ల చాల మంది కిందపడి గాయపడిన సందర్భాలున్నాయి. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇంకేంతమంది గాయాలపాలు కావాలని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌కు మరమ్మత్తులు చేయాల్సిందిగా సిపిఎం నగర కమిటీ సభ్యులు బి రంగస్వామి కోరారు.

## నూతన కమాండెంట్‌ను కలిసిన నగరపాలక కమిషనర్

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః**



ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ కర్నూలు రెండవ బెటాలియన్ కమాండెంట్‌గా బాధ్యత చేపట్టిన ఎం దీపిక పాటిల్‌ను నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. గురు వారం పటాలం పరిపాలన విభాగ కార్యాలయంలో కమాండెంట్‌ను కమిషనర్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ఠకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ కమిటీ మెంబర్లు



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** ఆలూరులోని కోట వీధిలో సిద్దేశ్వరస్వామి గుడి వద్ద ఈనెల 9,10వ తేదిల్లో దేవమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఆహ్వానించినట్లు ఆలయ కమిటీ మెంబర్లు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమం బిలేహాల్ మల్లికార్జునస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు. 9వ తేది ఆదివారం ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు ఆలయ పూజా కార్యక్రమాలు మరియు మాఘ త్రయోదశి, 10వ తేది సోమవారం ఉదయం 6గంటల నుండి 7గంటల వరకు నక్షత్రయుక్త మకర లగ్నంలో అమ్మవారి ప్రతిష్ఠ జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు జీర గౌడ, నీలకంఠ, చిట్టీ, ఈరప్ప, మధు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి,ఫిబ్రవరి6,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా నూతన ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను గురువారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పూలబోకె అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఆమెతో పాటు రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.శాంతిభద్రతల విషయంలో తాము పోలీస్ అధికారులకు,సిబ్బందికి సహకారం అందిస్తామన్నారు.



# లీజు గుడువు ముగుసినా..!

- శిల్పా సహకార, శిల్పా మహిళా బ్యాంకు, నంది రైతు సమాఖ్య కార్యకలాపాలు
- ఏడాది గడుస్తున్నా ఖాళీ చేయించని అధికారులు
- తప్పుడు డాక్యుమెంట్‌లు సృష్టించి బాడుగకు తీసుకున్నారు
- రైతులకు, ప్రభుత్వానికి భారీగా నష్టం... స్థలం మాదంటూ హైకోర్టులో రీట్ పిటీషన్
- మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా : మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి



**నంద్యాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన వ్యవసాయ కమిటీకి చెందిన దుకాణాలు తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి కారుచౌకగా దుకాణాలు దక్కించుకొని గడువు ముగిసినా వ్యాపారాలు సాగిస్తున్నారని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. టెక్కె వ్యవసాయ మార్కెట్ కారా ్యలయంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ కల్పనా కుమారిని కలిశారు. ఈసందర్భంగా మార్కెట్‌యార్డు డైరెక్టర్‌తో మాట్లాడుతూ శిల్పా సహకార, శిల్పా మహిళా బ్యాంకు, నంది రైతు సమాఖ్య గడువు ముఎగిసినా ఎందుకు ఖాళీ చేయించలేదని దుకాణాలు తీసుకునే సమయంలో తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి తక్కువ ధరకు తీసుకున్న డాక్యుమెంట్ ఎందుకు పరిశీలించలేదన్నారు. ప్రస్తుతం 30-06-2024లో గడువు ముగిసినా ఖాళీ చేయించలేదన్నారు. ప్రభుత్వానికి రైతులకు నష్టం కలిగించినా పట్టించుకోకపోవడం విశేషమన్నారు. మార్కెట్‌లో చిన్నదుకాణం బాడుగతీసుకున్నాం రూ.10 వేలు పైనే ఉందని వీరికి ఒక్కొక్క దుకాణం రూ.2 వేలకు ఇచ్చి బారీ నష్టం కలిగించారన్నారు. గడువు ముగిసినా ఇప్పటి వరకు ఎందుకు ఖాళీ చేయించలేదు. కనీసం నోటీసులు అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. అన్నింటికి సమాధానం ఒక్కటే అని ఫిర్యాదు ఇవ్వండి. చర్యలు తీసుకుంటాం అనే సమాధానం రావడం గమర్హాం. సామాన్యులకు ఒక న్యాయం ఉన్నవారికి ఒక న్యాయం అని తెలుస్తోంది. అనంతరం మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి మీడియా మాట్లాడుతూ నంద్యాలలో మార్కెట్‌యార్డును 1970లో స్థాపించారన్నారు. నూనెపల్లెలో 1969లో స్థాపించి అక్కడ కార్యాలయాలు, గోడౌన్స్ కట్టించారన్నారు. మారె ్కట్‌యార్డుకు సంబంధించి 1975 నుంచి ఎందరో ప్రముఖులు చైర్మన్‌లు పనిచేశారన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం శిల్పా సహకార, శిల్పా మహిళా బ్యాంకు, నంది రైతు సమాఖ్యను ఏర్పాటు చేసేందుకు మార్కెట్‌యార్డుకు సంబంధించిన 20 దుకాణాలు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి తక్కువ ధరకు లీజుకు తీసుకున్నారు. లీజు సమయంలో డాక్యుమెంట్‌లు సరిగాపరిశీలించకుండా లీజుకు ఇచ్చారని వాటికి సంబంధించిన అధారాలు తమ వద్ద ఉన్నాయని మీడియాకు చూపించారు. అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు నష్టం కలిగించారన్నారు. స్వార్థప్రయోజనాల కోసం వ్యాపారాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఏ దుకాణం తీసుకున్నా రూ.10 వేలకు తక్కువ లేదన్నారు. దొంగ డాక్యుమెంట్‌లు సృష్టించి 20 దుకాణాలకు నెలకు రూ.40 వేలు ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు లీజు గడువు ముగిసిన తరువా ఖాళీ చేయకుండా ఏడాదిగా వ్యాపారాలు చేస్తున్నారన్నారు. గడువు ముగిసినా అధికారులు ఎందుకు ఖాళీ చేయించలేకపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. లీజు డాక్యుమెంట్‌లో ఆ దుకాణాల్లో ఎలాంటి సమావేశాలు నిర్వహించకూడదని ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా శిల్పా మహిళా బ్యాంకులో సమావేశాలు నిర్వహిస్తునా ్న అధికారులు మౌనంగా ఉన్నారని ఆరోపించారు. నంది రైతు సమాఖ్యకు సంబంధించి డాక్యుమెంటు ఎంవి కృష్ణారెడ్డి పేరుతో స్టాంప్ తీసుకొని బి రెడ్డి పేరుతో సంతకాలు ఉన్నాయన్నారు. శిల్పా సహకార్ సైతం బిరెడ్డి పేరుతో సంతకాలు ఉన్నాయని అధారాలతో చూపించారు. గతంలో వారికి అనుకూలమైన చైర్మన్‌తో ఉత్తర్వులు పొంది తప్పుడు డాక్యుమెంట్‌లు సృష్టించి లీజు పొందారన్నారు. నూనెపల్లె మారె ్కట్‌యార్డు ప్రభుత్వ స్థలమని అందరికి తెలిసిన విషయమే అన్నారు. నూనెపల్లె మార్కెట్‌యార్డు స్థలాన్ని కొట్టేయడానికి తప్పుడు డాకు ్యమెంట్ సృష్టించి ఈస్థలం మాదే అంటూ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వ స్థలాలు, ఆస్తులను కొట్టివేయాలని చుస్తున్న అధికారులు మౌనంగా ఉండడం దారుణమన్నారు. శిల్పాసహకార్, శిల్పా బ్యాంక్‌లను ఖాళీ చేయించకుంటే చట్టప్రకారంగా వెళ్తామన్నారు. ఈవిషయాలను శ్రీశైలంకు వస్తున్న మంత్రులు ఎన్ఎండి ఫరూక్, అచ్చం నాయుడు, ముఖ ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## ఇష్టపడుతూ చదవాలి.. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి



**కోసిగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** బాగా చదువుకుని పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత కోర్సుల దిశగా అడుగులు వేయాలని, ముఖ్యంగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకునికళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని ఎస్ఐ చంద్రమోహన్ అన్నారు..గురువవారం కోసిగి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోల్ సభను కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మిదేవి అధ్యక్షతన నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగాకోసిగి ఎస్ఐ చంద్రమోహన్ పాల్గొన్నారు.. ముందుగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ వీడ్కోల్ సభలో జ్యోతి ప్రజ్వాలన చేసారు.. అనంతరం విద్యార్థుల గురించి కళాశాలలోని సౌకర్యాల గురించి కళాశాల ప్రిన్సిపల్ తెలియజేసారు.. అనంతరం ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూకోసిగిలాంటి ప్రాంతంలో వలసలు ఎక్కువగా ఉన్నాయని దీంతో చదువులు మధ్యలో ఆపేసి తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు కూడా వలసలుపోతున్నారన్నారు.. అయితే విద్యార్థులు మధ్యలోనే చదువును ఆపకుండా ఉన్నత విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులు కూడావారిని ప్రోత్సాహించాలని సూచించారు.. మంచి మార్కులతో పాసై కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు..అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.. కళాశాల అధ్యాపకులుఉదయ్‌కిరణ్, వెంకటేశప్ప, సాంబశివుడు, రణప్రతాప్, ఈరన్న, మద్దిలేటి, అనంతమ్మ, జ్యోతి, విజయమ్మ, రంగమ్మ, నాగేంద్ర, తదితరులుపాల్గొన్నారు..

# ఎవడైతే నాకేంటి..!

**: ఆ కార్యాలయంలో ఆతను దురుసుగా ప్రవర్తించడం అలవాటుగామారింది**

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా నందు ఫైర్ మెన్‌గా పనిచేస్తున్న ముదిగేడు రాజ్‌కుమార్ అనే వ్యక్తి ఇతర ఫైర్ మెన్ పట్ల అనగా లీడింగ్ ఫైర్ మెన్ మరియు డ్రైవర్ అపరేటర్లపైన దురుసుగా ప్రవర్తించడం, బూతులు మాట్లాడడం, అఫీసర్లను కూడ అనగా ఏడిఎఫ్ఓ స్థాయి నుండి డిజి స్థాయి వరకు అందరిని మెస్ ముందు అమ్మనా బూతులు మాట్లాడడం, నన్నెవరు ఏమి పీకలేరని అనడం ప్రతిరోజు జరుగుతుంది. ఇతను స్టేషన్‌కు ప్రతిరోజు మద్యం సేవించి వస్తుంటాడు. ఇతని విఫరీత ప్రవర్తనలో స్టేషన్ అఫీసర్‌ను సైతం లెక్కచేయకుండా ఏ రోజు ఫైర్ కాల్ కూడ రాడు. ఇటీవల మంగళగిరి డ్యూటి అతనికి వేసినారని ఆరోగ్యం బాగున్న కూడ సీక్ లివ్ పెట్టి రాజకీయ కార్యకర్తలతో తిరుగుతూ పైరవీలు చేసు ్త తిరుగుతున్నాడు. నిత్యం విజయవాడ, సెక్రెటరియేట్, అసె ంబ్లీల చుట్టు తిరుగుతూ ఒక ప్రభుత్వ ఉద్యోగిలా కాకుండా ఒక రాజకీయ కార్యకర్తలాగ ప్రవర్తిస్తున్నాడు. కొద్ది మంది స్టేట్ లెవెల్ ఫైర్ అసోసియేషన్ నాయకులతో కుమ్మకై నేడు కర్నూలు జిల్లా నందు ఎన్నికలు కూడ జరగకుండా జిల్లా ఫైర్ మెన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యేవిధంగా చేసుకున్నారు. అప్పటి నుండి జిల్లాలో మెన్‌ను మిమ్మల్ని సస్పెండ్ చేయిస్తా, స్టేషన్ అఫీసర్, కోడుమూరుకు ట్రాన్స్‌ఫర్ చేయిస్తానని ఆతనినే బెదిరిస్తున్నారు. వీరికి కోడుమూరులో పనిచేస్తున్న ఫైర్ మహేశ్వర్‌రెడ్డి అని ఇంకోకడు సపోర్టు ఇటీవల మంగళగిరి సిఎం సెక్యూరిటి డ్యూటికి ఇతనిని వేసినారని ఏడిఎఫ్ఓ చిన్నబజారి సార్‌తో చాలపెద్ద గొడవ పెట్టుకొని నాకే డ్యూటి వేస్తారా, యూనిఫాం వేసుకొని నేను అక్కడ డ్యూటి చేయాలా అని ఏడిఎఫ్ఓను చాల అవమానించడం జిల్లాలో అందరి మెన్‌కు తెలుసు. డిపార్టుమెంట్‌లోనే వీడు ఒక పనికిమాలిన వాడిగా అందరి దగ్గర డబ్బులు వసూలు చేస్తు అందరిని బెదిరిస్తు మద్యం మద్యం సేవిస్తు డ్యూటికి రావడం లాంటి వికృత చేష్టాలు చేస్తున్నారు. పదే పదే ఇక్కడి కర్నూలు ఎమ్మెల్యే, మంత్రి టీజీ భరత్ వద్దకు వెళ్తుండడంతో మంత్రి కూడ వీడికి చివాట్లు పెట్టినాడు. వీడి అగడాలు అన్ని ఇన్నికావు. డిపార్టుమెంట్‌కు చీడపురుగు అయిన వీడిపై యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నారు.





# గుండెపోటుకు సంజీవని.. ఇంజక్షన్ టేనెక్కుటు ప్లస్..!

**: సమయానికి రండి..ప్రాణాలు నిలబెట్టుకోండి**
**: డాక్టర్ భరత్ కుమార్**



**మిడుతూరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** సెకండ్లలో వ్యక్తుల ప్రాణాలు హరించేది గుండె పోటు, ఒక నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలి తీసుకుంటుందని వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటుతో చాలామంది చనిపోతున్నారని, గుండె నొప్పి అనిపించగానే ఆలస్యం చేయకుండా సమయానికి ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకొని ప్రాణాలు కాపాడుకొండని జనరల్ మెడిసిన్ డాక్టర్ భరత్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన మిడుతూరులో కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో గురువారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తిరుపతి ఆధ్వర్యంలో గుండెకు రక్ష అనే స్టెమి పోస్టర్స్ విడుదల , అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ మనదేశంలో అత్యధికంగా గుండెపోటుతో మరణిస్తున్నారని దానికి కారణం ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడం, అంటే 6 నెలలకు ఒకసారి బిపి, షుగరు, రక్త పరీక్షలు చేయించుకొని అనంతరం వైద్యుల సలహా మేరకు నడుచుకోమన్నారు. గుండెపోటు రావడానికి ప్రధాన కారణం కొలెస్ట్రాల్ పెరగడం, అతిగా మద్యం, పొగ త్రాగడం వల్ల అధిక సంఖ్యలో గుండెపోటు బారిన పడుతున్నారన్నారు. ముఖ్యంగా ప్రతి వ్యక్తి రోజు వ్యాయామం తప్పనిసరిగా చేయలన్నారు. ఎవరికైనా కళ్ళు తిరిగి కింద పడడం, చెమటలు పట్టడం, ఎడమ చేయి భుజం నొప్పిగా ఉందని అనిపించినా,గుండె నొప్పిగా ఉందని అనిపించగానే వెంటనే మిడుతూరు ఆసుపత్రికి చేరుకొని వైద్యం చేయించుకోవాలన్నారు. ఎందుకంటే నొప్పి కలిగిన వెంటనే ఇక్కడకు చేరుకుంటే సంబంధిత పరీక్షలు నిర్వహించి గుండెకు సంబంధించిన డాక్టర్ తో సంప్రదించి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న టే నెట్టు ప్లస్ ఇంజక్షన్ వేసి ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడుగలుగుతామన్నారు. ఇలా గుండె నొప్పితో వచ్చిన 9మంది కి ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలు కాపాడుగలిగామన్నారు. ఏ సమయంలోనైనా రాత్రి, పగలు ఎప్పుడైనా మిడుతూరు ఆసుపత్రిలో ఈ ఇంజక్షన్ అందుబాటులో ఉంటుందని ఆలస్యం చేయకుండా సమయానికి వచ్చి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. దాదాపు 46వేల విలువగల ఈ ఇంజక్షన్ గుండెపోటు వచ్చిన వారికి సంజీవని లాంటిదని, ఇక్కడ అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయని, వైద్యులు ,వైద్య సిబ్బంది యొక్క సేవలు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దశరథ రామయ్య ,డాక్టర్లు తిరుపతి ,శారద ,సాయి సుధా, నిఖిత, వ్యో మహేష్, కిరణ్ కుమార్ ,నర్సింగ్ ఆఫీసర్ మూర్తుజావలి, రామ తులసి, సుబేదా ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బిసిల పక్షపాతి

**కర్నూలు హాస్పిటల్. ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ బిసిల పక్షపాతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి నిరూపించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యాదవ సాధికార కమిటీ కన్వీనర్ జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వర్‌రావు యాదవ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయం రానున్న రోజుల్లో నామినెటెడ్ పదవుల బర్తీలో బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆమోదం తెలపడంతో టిడిపి బిసిల పక్షపాతిగా ఉందన్నారు. ఎన్నికల మందు ఇచ్చిన హామి మేరకు బిసిల రక్షణ చట్టం గురించి మంత్రివర్గంలో చర్చ, చట్టసభల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడం జనాభా దమాషా ప్రకారం, కుల గణన గురించి కేంద్రానికి చంద్రబాబు లేఖరాయడం వీటన్నింటికి మంత్రివర్గంలో అమోదం తెలపడం జరిగిందన్నారు. ఖచ్చితంగా బిసిలకు మంచి జరుగుతుందని పదవులు, హోదాలు వస్తాయని ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలు జాతికి అందుతాయని బిసిలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.







